మదనపల్లి క్షయరోగ చికిత్సా ప్రదర్శన కేంద్ర ప్రారంభోత్సవం
5-వ పేజీ

ఆంధ్రపత్రిక

317160

శాంతి రక్షణ సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం
3-వ పేజీ

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 35 No. 133 FRIDAY 13th AUGUST 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

ప్రజలజీవనవ్యయంలో విపరీతమైన పెరుగుదల: భారతప్రభుత్వ సిద్ధి

నైజాం సైనికదళాల సర్వసేనాని పదవికి బీరార్ యువరాజు రాజీనామా

న్యూఢిల్లీ, ఆగస్టు 11: నైజాం సంస్థాన సైనిక దళముల సర్వసేనాని బీరార్ యువరాజు తమ సర్వసేనాపతి పదవికి రాజీనామా నిచ్చినట్లు ఇక్కడ తెలియవచ్చినది. ఈ రాజీనామాకు కారణం ఇంతకంటే పెద్ద ఉద్యోగంలో కేమైనా వెళ్లడమూ లేక హైదరాబాదు ప్రభుత్వంతో ఏమైనా అభిప్రాయభేదాలు కల్గడమూ అన్నది స్పష్టంకాలేదు. బీరార్ యువరాజు సంస్థాన సైనిక దళాలకు సర్వసేనాని, జనరల్ ఎల్ద్రోస్ సేనాపతి.

రంగూన్ లో కర్ఫ్యూ అమలు

కమ్యూనిస్టుల పట్ల సానుభూతి

రంగూన్, ఆగస్టు 11: బర్మా సైన్యములోనుండి పారిపోయినవారు చాలామంది కమ్యూనిస్టు తిరుగుబాటుదార్లయెడ లసానుభూతి కలిగియున్నారు. వీరు చర్యకై కొందరును భయంపేర్పడుటచేత ఆయుధపాణులగు కాపలావారు రంగూనులో నేటి రాత్రి 8 గంటల కర్ఫ్యూను అమలు చేయుచుండిరి. రంగూన్‌లోను రంగూన్ పరిసర జిల్లాలలోను సంఘటనలు జరిగినట్లు తెలియరాలేదు. సేనలోనుండి పారిపోయినవారు దుండగములు చేయు అవకాశమునుగూర్చి నన్న హెచ్చరికచేసినతరువాత రంగూను, పరిసరజిల్లాల పోలీసుస్టేషన్ల దగ్గర రోడ్లకు అడ్డంకులు నిర్మించిరి. పరిస్థితులు అదుపులో నున్నవని, అదుర్దాకు కారణమేమియు లేదని బర్మాసర్వసేనాధిపతి ప్రకటించెను.

సైన్యమునుండి పారిపోయినవారుప్రజా వాలంటీర్ దళ 'వైట్ బాండ్'లో చేరుచుండిరని యిటీవల తెలియవచ్చెను. ఈ సంస్థ ధనిక్యూ విధానమునకు ప్రతికూలముగానున్నది. కమ్యూనిస్టు తిరుగుబాటుదార్లతో ప్రత్యేక రాయబారములు జరపవలెనని ఈ సంస్థవారు కోరుచున్నారు. అ. ప్రె.

గాంధి హత్యకేసు విచారణ: తిరిగి వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 12: గాంధి కేసులో ముద్దాయి శంకరకిష్టయ్య ఈరోజుకూడా అస్వస్థుడై వున్నందున విచారణను రేపటికి వాయిదా వేయవలసినది.

పాలస్తీనాపై అబ్దుల్లా ఆధిపత్యాన్ని నెలకొల్పడానికిబ్రిటన్, అమెరికాపన్నాగం

సమితి మధ్యవర్తి బెర్నాడోట్ పరిష్కార పథక అంతర్యం

బ్రిటిష్‌వారి చేతుల్లో కీలుబొమ్మయైన ట్రాన్స్‌జోర్డాన్‌రాజు అబ్దుల్లా ఆధిపత్యం క్రింద పాలస్తీనాను పెట్టుటకు సమితిమధ్యస్థ పర్తి బెర్నాడోట్ కొత్తపథకం తయారు చేసినట్లు సోవియట్ రచయిత దాల్నీ దోవ్, సోవియట్ ప్రభుత్వ పత్రికయైన ఇజ్వెస్టీయాలో వ్రాసెను.

ఒకవైపున అరబ్ దురాక్రమణను రెచ్చగొట్టుట, మరొకవైపున ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశ నిర్ణయమును సవరించ ప్రయత్నించుట బ్రిటన్ అనుసరించిన ఈ ద్వంద్వవిధానమే పాలస్తీనా యుద్ధమునకు కారణమని, నూనెగనులపై స్వామ్యము కొరకు తంటాలుపడే బ్రిటన్ అమెరికాలు పాలస్తీనాలో యుద్ధజ్వాలలను ప్రకోపింప చేయుచున్నవని, యిప్పటికీ బ్రిటన్ అమెరికాలు తెరవెనుక చాలా నాటకం ఆడుతున్నవని యీయన వ్రాసెను.

దేశముయొక్క సాంఘిక ఆర్థిక వ్యవహారములను సమన్వయపరచి, ఆర్థిక విధానమును సక్రమంగా నిర్వహించుటకై ఒక ప్రత్యేక ఆర్థిక (ఎకానమిక్) మంత్రిని నియమించితే బాగుండునని తనకు ఒక ఆలోచన కలుగుతున్నదనీ, అయితే ఈ ఆలోచన ఆచరణయోగ్యమో కాదో ఇంకా నిర్ధారించలేదనీ, నెహ్రూ జెల్లడించెను. "ఇటువంటి ప్రత్యేక మంత్రినే గనక నియమించేయోచన, అతనికి మామూలు దైనందిన కార్యభారం ఏమీలేకుండా చేయవలెను; ఒక సంక్షోభహారాదుల తోనూ నిపుణులతోనూ సంప్రతింపులు జరుపుతూ, రెండవసంక ప్రభుత్వంలోని వివిధ మంత్రులతోనూ సమాలోచనలు సాగించుచూ, కేంద్ర ప్రభుత్వముయొక్క ఆర్థిక విధానమును అతడు ఏకతాటిమీద నడిపించవలెను. ధరలు పెరుగుటవలన ప్రజల జీవితపరిస్థితులు దుర్భరమైనవని సభికులు ఎవ్వరూ ప్రభుత్వమునకు ప్రత్యేకంగా తెలియచెప్పవలసిన అవసరంలేదు; ఈ పరిస్థితిని ఏవిధంగా అధిగమించవలెనన్నదే అసలుసమస్య; ఈ సమస్యా పరిష్కారమునకు మార్గంఏమిటో సభికులు సూచించవలెను.

ద్రవ్యోల్బణమును అరికట్టుటకు మార్గం సూచించ గలందులకై ఒక కమీషన్‌ను నియమించవలెనని త్రీర్మానంలో సూచించబడినది; కాని పండిట్ జాహూర్లాల్

(4-వ పేజి చూడుడు)

అలాస్కాలో రాడార్ల రక్షణ శ్రేణి

అటావా, ఆగస్టు 12: అలాస్కాపై దురాక్రమణ జరగకుండా ప్రథమ రక్షణశ్రేణిగా రాడార్లను ఏర్పాటు చేయడానికి కెనడా, అమెరికా ప్రభుత్వాలు ఆలోచిస్తున్నట్లు రూఢిగా తెలుస్తున్నది.

సత్తువపోయిన మీ భూమికి కావలసినవి

శ్రేష్ఠమైన రసాయన ఎరువులు

అమ్మోనియం సల్ఫేట్

మరియు

సూపర్ ఫాస్ఫేట్

ఇవి వాడినచో, ఫలసాయము అనేక రెట్లు హెచ్చును

FACT

ఫెర్టిలైజర్సు అండ్ కెమికల్సు తిరువాన్కూరు లిమిటెడ్. ఎల్లూరు - ఆల్వాయి.

(తిరువాన్కూరులో స్థాపింపబడినది. సభ్యులకు నియమిత వాటాలు)

మేనేజింగ్ ఏజంట్లు:

శేషశాయి బ్రదర్సు (తిరువాన్కూరు) లిమిటెడ్.

తిరువనంతపురం.

CP-228

నూతన ప్రపంచనిర్మాణంలో నేటి విద్యార్థుల బాధ్యత

లండన్‌లోని భారతవిద్యార్థులకు ప్రధాని నెహ్రూ సందేశం

లండన్, ఆగస్టు 11: "మన సుందరమైన దేశములో నివసించువారమైనను అత్యంతక్లిష్ట, విషమకాలములో జీవించుచున్నాము. ప్రస్తుత సమయమున ఈక్లిష్ట పరిస్థితుల నెదుర్కొని వానిని చక్కచేయు బాధ్యత విశేషముగా పెద్దవారిపై బడుచున్నది. పాతతరమునకు చెందినవారి అధ్వర్యము త్వరలో సమాప్తమగును. ఈనాడు విద్యార్థులుగా నున్నవారు నూతన ప్రపంచమునకు రూపొందించు భారమును తలదాల్చవలసి యుండును' అని లండన్ పరిసరమున ఈస్టు క్రోయిడన్‌లో అంతర్జాతీయభాషా సమితిలో నివసించుచున్న భారత విద్యార్థులకును, ఇతర విద్యార్థులకును సందేశమంపుచు భారత ప్రధాని పండిత నెహ్రూగారు చెప్పుచున్నారు.

"నేటి యువకులు నూతన ప్రపంచ వ్యవస్థా నిర్మాణమునకై తగిన శిక్షణమును అలవరచుకొన్నగాని, తమ కర్తవ్యంత ప్రియములైన ఆశయముల లక్ష్యములసిద్ధికై నిరంతరముగా కృషిచేసినగాని నూతన ప్రపంచ వ్యవస్థ యేర్పడదు. ఇతరదేశ ప్రజల యెడలను, ఇతర దేశముల యెడలను ద్వేషము, దౌర్జన్యముచేయు తలంపు ఉన్నయెడల నూడా నూతన ప్రపంచ వ్యవస్థ యూపొందదు. అన్నిదేశములకు, అన్నిజాతులకు, వ్యక్తులందరికి స్వేచ్ఛ, సమానావకాశములు ఉండు ప్రాతిపదికపైనే మనము నూతన ప్రపంచ వ్యవస్థను నిర్మింపగలమని నమ్ముచున్నాను. రాజకీయ సమస్యల పరిష్కార సందర్భమున గాంధిమహాత్ముడు మనకు చూపినమార్గమే సరియైనదని నాకు నిశ్చయభావ మేర్పడినది' అని సందేశములో భారత ప్రధాని చెప్పుచున్నాడు.

గోవింద మాలవ్యాగారి అనధికార తీర్మానంపై అధినివేశ శాసనసభ చర్చ



న్యూఢిల్లీ, ఆగస్టు 11: ఆహార ధాన్యములు, బట్ట, మొదలైన జీవితావసరవస్తువుల ధరలను తగ్గించడానికి అవలంబించవలసిన మార్గంఏమిటో తమకు సూచించగలందులకై, ప్రభుత్వము వెంటనే ఒక కమిషన్‌ను నియమించవలెనని కోరుతూ, పండిట్ గోవింద మాలవ్యాగారు ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై శాసనసభలో నేడు చర్చ జరుగుతుండగా, ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ మధ్యలో జోక్యము కలుగజేసుకొని, ప్రభుత్వముయొక్క ఆర్థిక విధానంపై ప్రస్తుత సమావేశవ్యవధి పూర్తి అయేలోగానే ఒక విస్పష్టమైన ప్రకటన జరుగుతుందని హామీ ఇచ్చెను. తాము అవలంబించనున్న ఆర్థిక కార్యక్రమం విషయమై నిర్దిష్టమైన ప్రతిపాదనలు త్వరలోనే ప్రకటింపబడగలవని నెహ్రూ విస్పష్టపరచెను.

ప్రభుత్వ వ్యవహారాలలో కుల మత విచక్షణ వుండరాదనే సమస్యపై అధినివేశశాసనసభచర్చ: పటేల్ హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 11: అధినివేశ శాసనసభలో నేడు అనధికార సభ్యుల తీర్మానములపై చర్చ ప్రారంభమయ్యెను. పరిపాలనా శాఖలకు ఉద్యోగులను నియమించడం మొదలుకొని రాజ్యచక్రమునకు సంబంధించిన సమస్త వ్యవహారములలోనూ ప్రభుత్వం వెంటనే ఏ విధమైన కులమతాల విచక్షణలకు ఆస్కారం లేకుండా చేయవలెననీ, ఇటువంటి విభేదములను, విచక్షణలను ప్రభుత్వం ఇక ఎంతమాత్రమూ గుర్తించకూడదనీ విజ్ఞప్తి చేయుచూ, ఆర్. ఆర్. దివాకర్‌గారు ప్రతిపాదించిన తీర్మానంపై సాగిన చర్చ నేడు పరిసమాప్తమైనది.

తీర్మానోద్దేశ్యంతో ప్రభుత్వం సూత్రప్రాయంగా ఏకీభవించుచున్నదనీ, ప్రస్తుత పరిస్థితులలో దీనిని ఆచరణలో పెట్టుటకు ఎంతవరకు అవకాశం ఉన్నదీ పరిశీలించుటకు ఒక కమిటీ నియమింపబడుననీ, ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేల్ సభలో హామీ ఇచ్చినమీదట తీర్మానం ఉపసంహరించబడినది.

తీర్మానంపై డా॥ పంజాబ్ రావ్ దేశముఖ్ తన ఉపన్యాసమును, గత సమావేశంలో అసమాప్తంగా విడిచిపెట్టిన చోట, తిరిగి అందుకొనుచూ, తీర్మానాన్ని తాను స్థూలంగా ఆమోదించుచున్నాననీ, కాని ప్రస్తుతం దేశంలో ఆర్థికంగా విద్యావిషయకంగానూ ఏర్పడిఉన్న ఉచ్చనీచ అసమాన పరిస్థితులలో ప్రభుత్వం దీనిని ఆమోదించనట్లయితే, అతీవ్రమైన అసంతృప్తికి దారితీయగలదనీ చెప్పెను.

తీర్మానమును ఉపసంహరించుకొనవలసిందిగా దివాకర్‌గారికి విజ్ఞప్తిచేయుచూ సర్దార్ పటేలు ఇట్లు ఉపన్యసించెను:-

(4-వ పేజి చూడుడు)

భారతదేశానికి బరోడా మహారాజా తిరుగుప్రయాణం

సంస్థానధనదుర్వ్యయం: ప్రముఖ శీర్షికలతో లండన్ పత్రికల ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 11: బరోడా సంస్థానములో యిటీవల జరిగిన పరిణామములను గూర్చి చర్చించుటకు బరోడా మహారాజు త్వరలో ఢిల్లీ వచ్చునని తెలిసినది. ప్రస్తుత సంస్థానాధీశ్వరుడు రాజ్యపరిత్యాగంచేయవలసిన బరోడా శాసనసభవారు గావించిన తీర్మానమును సమర్పించుచు బరోడా నాయకులు, బరోడా సంస్థానమునందలి అనేక ప్రజాప్రతినిధి సంస్థలవారు ఇండియా ప్రభుత్వ సంస్థానశాఖవారికి తంతి వార్త లంపియున్నారు.

పెద్దశీర్షికలతో లండన్ పత్రికల ప్రకటన

లండన్, ఆగస్టు 11: నేడు లండన్ పత్రికలు బరోడా వ్యవహారముల విషయమై బొంబాయినుండివచ్చిన వార్తలను పెద్ద శీర్షికలతో ప్రకటించినవి. బరోడా మహారాజు స్వంతఖర్చుల విషయమై ఆ సంస్థాన శాసనసభ గావించిన విమర్శల నెదుర్కొనుటకు మహారాజు బరోడా వచ్చుచున్నాడు అని ఆంగ్ల పత్రికల బొంబాయి విశేషములు తెలిపిరి. ఈ వార్తలను పురస్కరించుకొని లండన్ పత్రికలు 'ప్రపంచమునందలి సుపేరులలో రెండవవాడగు బరోడా మహారాజు గృహోన్ముఖుడైనాడు' అనియు, 'సంస్థానాధిపతుల దుర్వ్యయముపై దాడి అనియు, 'గైక్వారు రాజ్యపరిత్యాగము చేయవలెనని కోరబడుచున్నాడు' అనియు శీర్షికలు పెట్టెను. నేటిరాత్రి బరోడా మహారాజు న్యూయార్కునుండి లండన్‌వచ్చినప్పుడు ఈ శీర్షికలు, ఈ వార్తలు ఆయనకు ప్రత్యక్షమగును.

'బరోడా చేరినవెంటనే గైక్వారు తన సంస్థానములో తాత్కాలిక ప్రతినిధి ప్రభుత్వమును స్థాపింప చర్యలు గైకొనును. భారత యూనియనులోచేరు ఒప్పందికి సమ్మతించి ఈ తాత్కాలిక ప్రజాప్రతినిధి ప్రభుత్వము నయోజన పోటీంగుపద్ధతి పనుసరించి బరోడా ప్రథమ ఎన్నికలను జరుపవలసియున్నది' అని గైక్వార్ కార్యదర్శి చెప్పినట్లు యెయిలీ హెరాల్డు పత్రిక వ్రాసెను. మహారాజు రాజ్యపరిత్యాగము గావింపవలెనని బరోడా పార్లమెంటు గావించిన తీర్మానము ఆయనను శీఘ్రముగా గృహోన్ముఖుని గావించెనని లండన్ స్టార్ వ్రాసెను. మహారాజు బ్రిటనులో గుప్పులమీదను, గుప్పు పందెములమీదను విశేషధనమును వెచ్చించుచుండుటచేతనే ఆరేడు ద్రవ్యము దుబారాచేయుచున్నాడను విమర్శ భారత దేశములో బయలుదేరెనని లండన్ ఈవినింగ్ స్టాండర్డు వ్రాసెను. బరోడా మహారాజువద్ద 250,000 పౌన్డ విలువచేయు గుప్పు లున్నవి. గుప్పు పందెములకు పనికివచ్చు మేలురకపు అశ్వగణాభివృద్ధికై ఆయన యీయిరులో ఒక క్షేత్రమును కొనెను. ఇంగ్లండులో లేన గుప్పులు పరుగెత్తుటను చూచుటకు ఆయన విమాన రాజములో వెళ్లుచుండును. తనతో తన మిత్రులను గూడ తీసికొనివచ్చుచుండును' అని స్టార్ పత్రిక వ్రాసెను.

కాశ్మీర్ యుద్ధరంగానికి పాకిస్థాన్ కొత్త సేనలు

టిత్వాల్ వద్ద శత్రువులకు విశేషనష్టం

న్యూఢిల్లీ, ఆగస్టు 11: "కాశ్మీరులో యుద్ధము జరుగుచున్న ప్రాంతములమీద భారత విమానములు పరిశీలనార్థమై నేడు విహారము గావించెను. ఈ పరిశీలనవల్ల శత్రువు పాకిస్థానునుండి గొప్ప సేనలను కాశ్మీరునందలి తమ సైన్యముల సహాయార్థము పంపుచున్నట్లు తెలిసెను" అని రక్షణశాఖవారు నేటి సాయంకాలము ప్రకటించిరి.

ప్రకటనలో ఈ క్రింది విషయములు కలవు. "ఆగస్టు 10 తేదీ వేకువజామున టిత్వాల్ దక్షిణమున 45 నిమిషములపాటు జరిగిన యుద్ధములో మన సైనికులు శత్రువులబాడిని తరుగగొట్టి శత్రువుకు నష్టము కలిగించిరి. 14 శత్రు శవములు లెక్కింపబడెను. ఇంకా 16 మంది గాయపడినట్లు విశ్వసింపబడుచున్నది. శత్రువు శతఘ్నులతోను, మరఫిరంగులతోను, బ్రెన్ తుపాకులతోను చీకటి మగుసున మన స్థావరములపై తీవ్రదాడి గావించెను. శత్రువులు మన స్థావరములకు 40 గజముల దూరములోనికి వచ్చిరి. అప్పుడు జరిగిన యుద్ధములో మన సైనికులు తీవ్రముగా ప్రతిఘటించి శత్రువులను పారద్రోలిరి. టిత్వాల్ ఉత్తరమున మన కాపలాదళమొకటి శత్రుముఠాతో పోరాడి వారిని చెల్లాచెదరు గావించిరి.

ఆగస్టు 10 తేదీన నౌషేరా సైరుతిన, మన శతఘ్నులు సామానులను మోసుకొని పోవుచున్న 70 కంచరగాడిదలను, ఒంటెలను చెల్లాచెదరు గావించెను. 18 పశువులు మరణించెను. యూరీ-చకోటీ ప్రాంతములో శతఘ్నికా యుద్ధములు యింకను జరుగుచునే యున్నవి. (అ. ప్రె.)

కాశ్మీర్‌లో యుద్ధ విరమణ సూచన

చిత్తుప్రతిని కమిషన్ తయారు చేస్తున్నదట

కరాచీ, ఆగస్టు 11: ఐక్యరాజ్యసమితి కాశ్మీరు కమిషనువారు నేరుగూడ తమ యుద్ధవిరమణ సూచనయొక్క తాత్కాలిక ముసాయిదాను తయారుచేయుచుండిరి. ఇటీవల జూర్వు కాశ్మీరములోను, మధ్య కాశ్మీరములోను సంచారము దుగించిన కాశ్మీరు కమిషను సైనిక రాయబారవర్గము వారు పశ్చిమ కాశ్మీరు సైనిక పరిస్థితులను పరిశీలించుటకుగాను రేపు ఉదయము కరాచీనుండి జయలు చేరి వెళ్లెదరు. వీరుప్రత్యేక విమానములోవెళ్లి మొదట రావల్‌పిండి యందలి పాకిస్థాన్ ప్రధాన సైనిక కార్యస్థానమును వీక్షిందరు. అ. ప్రె.

వివిధ రాజ్య పార్లమెంట్ల ప్రతినిధుల సభ: ఇద్దరు భారత ప్రతినిధులు

న్యూఢిల్లీ, ఆగస్టు 11: వివిధ దేశాల పార్లమెంటు ప్రతినిధుల సభ రోమ్‌లో సెప్టెంబరు 6 మొదలు 11 వరకు జరుగుతుంది. 37 దేశాల శాసనసభా ప్రతినిధులు పాల్గొంటారు. భారతదేశం తరఫున ఇద్దరు శాసనసభ్యులను, ఈ సమావేశానికి పంపడానికి నిశ్చయించారు. భారతరాజ్యాంగ పరిషత్తు సభ్యులు డాక్టర్ బి. ఎన్. కేస్కార్, ఆర్. ఆర్. దివాకర్‌గారులు వెళ్లుతారు. (యు. ప్రె)

ఇప్పుడు అతని తువ్వాళ్లు ఎంతో పవిత్రముగాను తెల్లగాను అగుపడుచున్నవి

ఇందుకు సన్‌లైటే కారణము!

సన్‌లైట్ సబ్బు

బాధకుండగనే బట్టలను తెలుపుజేయును!

S 97-111 TL

జనరల్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.

స్థాపితము: 1907.

మద్రాసు డివిజనల్ ఆఫీసు: 304, తంబుచెట్టి వీధి, మద్రాసు 1.

కేవలము జాతీయ సంస్థ

అమలులో వున్న వ్యాపారము సుమారు	రు. 20,00,00,000
లైఫ్ ఫండ్సు	రు. 2,00,00,000
మొత్తము ఆస్తులు	రు. 2,20,00,000
చెల్లించిన క్లెయిములు	రు. 1,00,00,000

ఛైర్మన్: శ్రీ బి. ఎన్. జలాన్ గారు, of సూరాజ్‌మల్ నగర్‌మల్, కలకత్తా.

దక్షిణ ఇండియాలో బ్రాంచీలు:-మద్రాసు, మధుర, తిరుచునాపల్లి, కోయంబత్తూరు, కొలంబో, బెంగుళూరు, బళ్లారి, బెజవాడ. అన్ని ముఖ్యమైన పట్టణములలో ఇన్‌స్పెక్టరేట్ ఆఫీసులు గలవు.

ఇండియన్ ఆర్మీకి రిక్రూట్‌మెంటు

దిగువ ప్రదేశములలో అయితేదీలందు మద్రాసు, అసిస్టెంటు రిక్రూటింగు ఆఫీసరు, ఎక్స్ట్రా అసిస్టెంటు రిక్రూటింగ్ ఆఫీసర్లగారిచే ఎక్స్-సర్వీస్ మెన్ ఇన్‌టర్వ్యూ చేయబడుదురు.

స్థలము		తేదీలు 1948 ఆగస్టు
వాల్తేరు	(సెంట్రల్ రిక్రూటింగు ఆఫీసు)	16, 20, 21, 23, 29.
విజయనగరము	(గెస్టు హౌస్)	17.
శ్రీకాకుళము	(టి. వి.)	18.
అనకాపల్లి	(టి. వి.)	22, 23.
కాకినాడ		24.
బెజవాడ	(టి. వి.)	26.

అభ్యర్థులు 18, 40 సం.ల మధ్య వయసుకలిగి యుండవలెను. ఎత్తు 5 అడుగులు. అంతకుపైన. తూకము 100 పౌనులు, అంతకుపైన. అభ్యర్థులు తమతో దీక్షార్థి సర్టిఫికెట్లు, వయసు, విద్య వగైరాలకు సంబంధించిన దాస్యచెంట్లు తీసుకరావలెను.

ఆర్. గోవిందస్వామి నాయుడు,
అసిస్టెంటు రిక్రూటింగు ఆఫీసరు, మద్రాసు.

కొనుటకు జ్ఞాపకముంచుకొనండి... క్రొత్త గిబ్స్ డెంటిఫ్రిస్సును

★ క్రొత్త ఇంపైన రుచి
★ క్రొత్త రంగుడబ్బాలు

పళ్లను రోగుటకు గలుగైన పదార్థములను వాడరాంది. ఇది మీ పళ్లకు హాని కలుగజేయును. క్రొత్త గిబ్స్ డెంటిఫ్రిస్సును వాడండి. ఇది నురుగుపట్టి మెత్తగా నుండును. మరియు ఇది నూటికి నూరుపాళ్లు సురక్షితమైనది. మరియు శీఘ్రపజేయు క్రిములను చెల్లగొట్టుటకును, నాశనము చేయుటకును ఇది సహాయపడును. రోటికి, ఛార్జీలు ఇంపైన వాసనకూడ ఇది ఇచ్చును.

పళ్లను సురక్షితముగా తెల్లగా శుభ్రపరచును!

GD. 21-33 TL

స్వాతంత్ర్య పర్వదిన నిర్వహణము

ప్రజలకు రంగాగారి విజ్ఞప్తి

భారత స్వాతంత్ర్య పర్వదినమైన ఆగస్టు 15-వ తేదీన ఆంధ్ర ప్రజానీకము, ప్రజాసేవకులైన కాంగ్రెసు వారు గాంధీజీ ఆశయముల సాధించుటకు పునరంకితధారులు కావలెనని, రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాదుగారు సూచించిన కార్యక్రమమును కిసానులు, మజ్దూరులు, విద్యార్థులు, యువకులు, తదితరులు ప్రోత్సాహముగ జరుపవలెనని అఖిల భారత వర్కింగ్ కమిటీసభ్యుడు, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యన్. జి. రంగాగారు విజ్ఞప్తి చేయుచున్నారు.

భారత స్వాతంత్ర్య ప్రథమ వార్షికోత్సవము జరుపుటానే సందర్భమున కాంగ్రెసులోనూ, ఇతరముగాను ఉన్న లోటి దేశసేవకులందరికి నా శుభాకాంక్షలు. మహాత్మాగాంధి ప్రవచించి, ఆచరించినట్టి ప్రాచ్య సంస్కృతి, నాగరికత ప్రతిఫలింపచేసినట్టి స్వాతంత్ర్యమును ఎట్టిలేకకు ఘనము పొంది ప్రపంచములోని స్వాతంత్ర్య కాముక దేశముల సరసనుమనకర్హమైన స్థానమును ఆక్రమించుచున్నందులకు నేనిటీవల పర్యటన చేసిన ప్రాంతములందలి స్వాతంత్ర్య కాముకులెల్లరూ అత్యంత సంతృప్తి జెల్లడించిరి.

అమెరికా, ఆఫ్రికా, ఆసియాలలోని రంగుజాతులవారు ప్రాచ్య ప్రాంతమునందలి 40 కోట్ల ప్రజ ప్రపంచ సామ్యవాద విడికిలినుండి మహాత్మాగాంధి, పండిత నెహ్రూ, సర్దార్ పటేల్, రాజేంద్ర ప్రసాద్‌గార్ల నాయకత్వమున స్వాతంత్ర్యము సంపాదించినందుకు తమ ప్రత్యేక సంతృప్తి జెల్లడించిరి. తుదిదేశముల స్వాతంత్ర్య పోరాటములలోను, ఆంతరంగిక సంస్కరణలలోను మహాత్ముడు ప్రవచించిన నిర్మాణ కార్యక్రమ సూత్రములను అవలంబింప నిశ్చయించిరి. శ్రామికులకు సాంఘిక, రాజకీయ, ఆర్థిక రంగములందన్నిటపూర్తి ప్రజాస్వామికము కలిగించుట, ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా ప్రభుత్వముమీద, సాంఘిక వ్యవస్థమీద అధికారము వారికి కలిగించుట అను లక్ష్యములను సాధించి మిగతావారికి చూపు భాగ్యము మహాత్ముని అనుచరులమైన మనపైన, జాతీయ కాంగ్రెసుపైన ఉన్నది.

హైదరాబాద్ దినోత్సవాలు

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం, ఆగస్టు 9: హైదరాబాద్ కొందిశీకుల ఆధ్వర్యమున నిన్న యిక్కడ హైదరాబాద్ ప్రజాపోరాటదినోత్సవం జరుపబడెను. ఆసందర్భమున డా॥ శ్రీవిజి కేశవరావు అగ్యక్షతనను జరిగిన సభలో డా॥ తేతలి సత్యనారాయణమూర్తి, తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, సిట్ లక్ష్మీనారాయణగార్లు హైదరాబాద్ ప్రజాపోరాటమును గురించి ప్రసంగించిరి.

చికాకోల్

చికాకోల్, ఆగస్టు 9: నిన్న యిక్కడ హైదరాబాద్ ప్రజాపోరాటదినోత్సవ సందర్భమున డా॥ చిలుకూరి నారాయణరావుగారి అగ్యక్షతనను బహిరంగ సభ జరిగెను. హైదరాబాద్ ప్రజాపోరాటమును గురించి గౌతులచ్చన్న, రంగబాబుగార్లు ప్రసంగించిరి.

పేటేరు

పేటేరు, ఆగస్టు 9: ఈ గ్రామంలో నిన్న హైదరాబాద్ ప్రజాపోరాట దినోత్సవం జరుపబడెను. సాయంకాలం శ్రీ వి. కామేశ్వరరావుగారి అధ్యక్షతనను జరిగిన బహిరంగ సభలో రజాకార్ల దురంతములను ఖండించుచును, యూనియన్ ప్రభుత్వము హైదరాబాద్‌పై సైనిక చర్యలు తీసుకోవలసిందనీ తీర్మానములు చేయబడెను.

స్వాతంత్ర్య దినోత్సవమున ఖైదీల విడుదల

మదరాసు, ఆగస్టు 10: స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున విడుదలను పొందుటకు అర్హులుగా నిర్ణయింపబడిన ఖైదీలు 10 రోజుల శిక్షను అనుభవించినవారు 5 సంవత్సరముల శిక్షను అనుభవించునటువంటి 60 రోజుల్లో వయస్సుగలవారు.

1 సంవత్సరం లేక అంతకు తక్కువ శిక్ష విధింపబడి మూడునంతుల శిక్షపూర్తి చేసినవారు.

రెండవ తరగతి

మూడునెలలకు అంతకు తక్కువశిక్ష విధింపబడినవారికి 15 రోజులు శిక్షాకాలం తగ్గింపబడును.

ఒకసంవత్సరము అంతకు తక్కువ శిక్ష విధింపబడినవారికి 30 రోజులు తగ్గింపబడును.

ఒక సంవత్సరమునకు మించిన శిక్ష గలవారికి 60 రోజులు తగ్గింపబడును.

బ్రొస్టల్ స్కూల్స్‌లో యింకనూ 3 నెలలుగాని అంతకు తక్కువకాలము గాని శిక్ష అనుభవించుచున్నవారు విడుదల చేయబడుదురు.

ఈ విడుదలలు తగ్గింపులు యీ క్రింది వారికి వర్తించవు.

అలవాటుగా నేరములు చేయువారు, ప్రజారక్షణ చట్టము క్రింద నిర్బంధింపబడినవారు; భూరి బందిపోటు మానభంగము చేయుట మొదలైన నేరములు చేసినవారికి ఆగస్టు 15 వ నాడు ఖైదీలందరికీ ప్రత్యేక ఆహారమివ్వబడును.

చిలకలూరుపేటవద్ద బస్సులు ఢీకొనుట

12 మందికి తీవ్రగాయాలు

చిలకలూరుపేట, ఆగస్టు 8: గుంటూరు నుండి ఇచ్చటికి వచ్చుచున్న ఒక బస్సు నంకాయలపాడువద్ద మరొక బస్సును ఢీకొని కిందపడెను. 12 మంది ప్రయాణీకులకు తీవ్రగాయాలు తగిలెను. వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చిరి. గ్రామమునందలి డాక్టర్లందరు వచ్చి ప్రయాణీకులకు కట్లు కట్టుటకు వచ్చిరి. కట్లు కట్టుటకు ప్రయాణీకుల బట్టలనేచించి వాడిరి. తర్వాత వారందరిని గుంటూరు ఆస్పత్రికి తీసుకుపోయిరి. గాయపడ్డవారిలో ఇద్దరికి ప్రమాదంగా ఉన్నది.

తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ ఎన్నికలు

అక్రమమని ఆక్షేపణ

కాకినాడ, ఆగస్టు 10: జులై 31-న జరిగిన తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెస్ ఎన్నికలు సక్రమముగ జరుగ లేదని ఆక్షేపించుచు వేగేసిన అప్పల నరసింహరాజుగారు రాష్ట్రకాంగ్రెసు ఎన్నికల విచారణ సంఘమునకు ఫిర్యాదు చేసిరి. ఆక్షేపణకు ఈ క్రింది కారణములు తెలిపిరి.

కోఆప్టు చేసుకోబడిన 14మంది జిల్లా కాంగ్రెసు సభ్యులు ప్రాథమిక కాంగ్రెసు సంఘము దేనిలోనూ సభ్యులుగా లేరు. ఒక సభ్యుడు పావులూ కాంగ్రెసు సభ్యుడు కూడ కాడు. 39మంది జిల్లాకాంగ్రెసు సభ్యులు రహస్యబ్యాలటు పద్ధతికి వ్యతిరేకముగ బహిరంగముగ వోట్లు డిక్లేరు చేసిరి. తెలుపబడును.

అందుమీద ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు సంఘమువారు దానికి సంబంధించిన పైళ్లు, బాలెటు పత్రములు జిల్లా కాంగ్రెసు ఆఫీసులో సీలుచేయించిరి.

చిత్తూరుజిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

చిత్తూరు, ఆగస్టు 8: ఈ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం శ్రీ ఆర్. వెంకటరెడ్డి (ఎం. ఎల్. ఎ.) గారి అగ్యక్షతను మొన్న యిక్కడ జరిగెను. ఇంతవరకు ఆంధ్రులలో ఎవరినీ కేంద్ర ప్రభుత్వ మంత్రివర్గములోగాని, రాష్ట్ర గవర్నరుగాగాని, లేదంటే ఉన్నతోద్యోగములలోగాని నియమించ లేదు. కాబట్టి త్వరలో కాళీ అనుచున్న చెన్నరాష్ట్ర గవర్నరు పదవికి ఆంధ్ర నాయకులలో ఒకరిని నియమించవలెను. అని కేంద్ర ప్రభుత్వమును, అఖిల భారత కాంగ్రెస్ అధిష్ఠాన సంఘము వారిని కోరుచూ ఒక తీర్మానంచేసిరి. రాయలసీమ జిల్లాలోని రాజకీయ బాధితుల మాదిరిగా చిత్తూరుజిల్లా రాజకీయ బాధితులకు కూడ 15 యవ చొప్పున యివ్వవలెను. అని తీర్మానించిరి. జిల్లాలో నిర్మాణ కార్యక్రమం గృహ పరిశ్రమలు, మొదలగు వానిని గురించి ఒక ప్రణాళికను తయారుచేసి అమలు పర్చుటకు నిర్ణయించిరి. స్థానిక హిందీ విశారద విద్యాలయమునకు జిల్లా సంఘం తరఫున రు 500 లు విరాళ మిచ్చుటకు నిర్ణయించిరి.

(స్వ. వి.)

మంతెన వెంకట్రాజుగారిపై చర్య

శ్రీ మంతెన వెంకట్రాజుగారిపై చర్య తీసుకొనవలసిందిగా రాష్ట్ర కాంగ్రెసు, అఖిల భారత కాంగ్రెసు సంఘము పార్టీ నాయకునికి వ్రాసినటుల తెలియుచున్నది. ఈ విషయము 10 వ తేదీ రాత్రి పార్టీ కార్యవర్గములో చర్చింపబడెననియు, మంతెన వెంకట్రాజుగారు శాసనసభనుంచి రాజీనామా ఇవ్వనవసరము లేదనియు, సామి వెంకటాచలం చెట్టి మున్నగు సభ్యుల నివర్మనములు ముందుఉన్నవనియు, వారిని శాసనసభలో ఉంచ నివ్వవలసినదనియు పైవారికి వ్రాయుటకు తీర్మానించినటుల తెలియుచున్నది. వెంకట్రాజుగారు వర్కింగ్ కమిటీకి అప్పీలుచేసెదరని తెలియుచున్నది.

మా. బాపినీడు ఎం. ఎల్. ఎ. గారు కేంద్ర వ్యవసాయ పరిశోధకసంఘంశాఖా ఫలముల ఉపసంఘ సభ్యులుగ 1950 వరకు నియమింపబడిరి.

ఇండియా, హైద్రాబాద్ నాణెముల దొంగ మారకం

విజయవాడలో 4 గురు హైదరాబాద్ వర్తకుల అరెస్టు

విజయవాడ, ఆగస్టు 9: స్థానిక పోలీసు సబిన్‌స్పెక్టరు కె. ఎస్. రామారావుగారు, హైదరాబాద్, ఇండియా కరెన్సీ నాణెములలో చట్టవిరుద్ధంగా మారకం వ్యాపారం చేయుచున్న నలుగురు హైదరాబాద్ వర్తకులను నేడు అరెస్టుచేసిరి. ఈ నలుగురు వర్తకుల నుండి పోలీసులు రు 18000ల హైదరాబాదు నాణెములను, రు 10000ల ఇండియా నాణెములను పట్టుకొనిరి. వీరు ప్రతి 100 ఇండియా రూపాయలకు 180 హైదరాబాదు రూపాయల చొప్పున మారకం చేయుచున్నారని తెలియుచున్నది. అసలు మారకం రేటు ఇండియా కరెన్సీ రు 100 లు హైదరాబాదు నాణెములు రు 116లకు సమానం. వీరిద్వారా హైదరాబాద్ సంస్థానంలోకి ఇండియా నాణెములు దొంగతనంగా పంపబడుచున్నవి. హైదరాబాద్ సంస్థానంలోని గ్రామ ప్రాంతాలలో యూనియన్ నాణెముల కొరత పూర్తిగా ఏర్పడినది

(స్వ.వి.)

గ్రామకాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శుల సమావేశం

తాడేపల్లిగూడెం, ఆగస్టు 10: యీ తాలూకాలోని గ్రామకాంగ్రెస్ సంఘముల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారి అధ్యక్షతనను జరిగెను. స్వతంత్ర దినోత్సవం జయప్రదంగా జరుపుటకు నిర్ణయించిరి.

ఆగస్టు వీరుల సంస్మరణ

చికాకోల్, ఆగస్టు 10: నిన్న యిక్కడ ఆగస్టు వీరుల సంస్మరణ దినోత్సవం శ్రీ కన్నెపల్లి సూర్యనారాయణ శర్మగారి అధ్యక్షతనను జరుపబడెను. శ్రీ త్రిపురాన రాఘవదాసుగారు ఆగస్టు ఉద్యమ చరిత్ర, స్వాతంత్ర్య సంపాదన, గాంధీజీ సందేశాలు మొదలగు విషయములను గురించి ప్రసంగించిరి. తర్వాత ఆగస్టు ఉద్యమంలో ప్రాణముల గోల్పోయిన వీరులను సంస్మరించుచు ఒక తీర్మానం చేసిరి.

(స్వ. వి.)

కమ్యూనిస్టు అరెస్టు

నిమ్మకూండ, ఆగస్టు 7: తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి నాదెండ్ల ఆంజనేయులుగారిని స్థానిక పోలీసు సర్కిల్ యిన్‌స్పెక్టరు, సబ్ యిన్‌స్పెక్టరు గార్లు పోలీసులతో వెళ్ళి నడిగడ్డగ్రామంలో అరెస్టు చేసిరి.

అమ్మకము

గాస్ ప్లాంట్లు అమ్మకము

ఆర్. ఎం. డబ్ల్యు. గాసోనిటర్సు, సెంట్రల్ అండ్ ప్రావిన్సియల్ గవర్నమెంట్లవారిచే అప్రూవు కాబడినవి. ఆప్ డ్రాఫ్టు, క్రాస్ డ్రాఫ్టు మాడల్సు వంటనే డెలివరికి దొరకును. ఫ్రీడు బ్లోయర్ కాకుండ, మద్రాసులోని వర్క్స్‌నందర్ధరు. 950/-లు. వివరములకు, రాజగోపాల్ మోటారు వర్క్స్, 8/186, మౌంటురోడ్డు, మద్రాసు.

నోటీసు

ఓరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్

కర్నూలులోని శ్రీ బి. జి. నేపల్లి శేషయ్య చెట్టిగారి జీవితముపై భీమా చేసిన నెం. 217839 రు పాలిసీపోయిన దని తెలిపినందున యీ నోటీసు లగాయతు ఒక నెల లోగా మాకు ఆక్షేపణలు రానియెడల డూప్లికేటు పాలిసీ జారీచేయబడును.

(సం) ఎల్. ఎస్. వైద్యనాథన్.
మేనేజరు, బొంబాయి.

9-వ తేదీ ఆగస్టు 1948.

ఉబ్బసము

"ఆస్తమాక్యూర్ చిత్రకోట్ కొండమూలిక" ఒక్క మోతాదు 10-8-48 తేదీ హర్డిమనాడు తీసుకోవలెను. ఉబ్బసము నిశ్శేషమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయుడు. *Mahatma* Shiri Chitrakut Damanashak Ayurvedic Sidh Sewa Ashram Chitrakut, Banda, U.P.

మాని వీటా త్రాగి బలముగాను ఆరోగ్యముగాను ఉండండి

TRADE HVH MARK

సోల్ సెల్లింగ్ ఏజెంట్లు:
దాసే అండ్ కో. లిమిటెడ్
పోస్టు బాక్సు 93, మద్రాసు.

బ్రాంచీలు: విశాఖపట్నం, కాకినాడ, పుదుచ్చేరి, సికందరాబాద్, (డక్కన్)

8Z-12

నమ్మడానికి వీలు లేనంత అందమైన జుట్టు

మీ అందము అతిశయించ శీపిరి విసిరలాడే యింపైన జుట్టుకన్నను వేరొకటి లేదు. ఆకర్షించు అద్భుత అయిల్ అయిర్ యర్కబ్బు కొద్దిగా తెలివి మర్దనచేస్తే తలిదన్నము ఎక్కువ మన్నగాను, జుట్టు ఎక్కువ మృదువుగా విసరగలడుతూ ఉన్నట్లు మీకు తెలుస్తుంది. దీనము జుట్టు లాగా పెరిగి బంధాలు తమాలు మంత్రపోతాయి. ఆశ్చర్యకరమును పొలగించి కత్తులకును పెరదుపరుచును చలువ చేయుచు.

జేమ్సు
ఆమ్లా హెయిర్ ఆయిల్

జేమ్సు పెర్ఫ్యూమరీ కంపెనీ
మదరాసు.

కడుపు నొప్పి

భోజనానంతరం మీరు కడుపునొప్పితో విలవిలలాడిపోతారంటే మీ ఉదరంలో ప్రమాదకరమైన ఆమ్లాధిక్యత పనిచేస్తూన్నదనీ, జీర్ణంకాని ఆహారాన్ని పులియబెట్టి, వాయువు పుట్టించి నున్నితమైన ఉదరకోశపు పొరలనే చెడుపుచేస్తున్నదనీ అర్థం. ఈ హంగామా అంతకూ కారణమైన ఆమ్లాధిక్యతను విరుగుడుపెట్టి మీబాధను సమూలంగా అరికట్టండి. మీకు కావలసినది 'బిస్మాగ్' (బైస్యురేటెడ్ మెగ్నీషియా) ఉదరకోశంలోని ఆమ్లాధిక్యతను తక్షణమే అరికట్టగలిగిన జగత్ప్రసిద్ధమైన ఔషధం ఇది. ఇంకొక మాట మీకు అజీర్ణం చేసినప్పుడు కొంచం 'బిస్మాగ్'ను నీళ్లతో సేవించండి, మూడు నిముసాలలో బాధ అస్వస్థత యావత్తూ అదృశ్యమౌతుంది. నేటి నుంచి మీరు ఏదనుకుంటే అది, ఎప్పుడనుకుంటే అప్పుడు ఆపైన బాధగాని అస్వస్థతగాని కలుగుతుందనే భయములేకుండా తినగలరు.

మీకు కావలసినది బిస్మాగ్ పొడుగాను, బిళ్లలుగాను, అందరు కెమిస్టులవద్దను స్టోరులలోను దొరకును.

BISMAG

సోల్ ఏజంట్లు:
జాఫ్రే మానర్సు & కో లిమిటెడ్.,
బొంబాయి-కలకత్తా-మద్రాసు-లాహోరు.

ఆఫ్రికా దేశంలో ప్రత్తి పడకటం

ఆఫ్రికాలో ప్రత్తి పడకటాని నేడు "ఆర్గీ" విస్తారంగా ఉపయోగిస్తున్నారు. ఈ పద్ధతిని ఆ దేశస్థులు అనేక శతాబ్దాల క్రితం అరబ్బుల నుంచి నేర్చుకున్నారు.

ప్రత్తి పంట ఇప్పుడు ప్రపంచమం దంతటా విస్తరించింది. నేడు నాణ్యతైన పొడవైనవైనా, తక్కిన పరిశ్రమలకు తగినవైనా యావత్ప్రపంచానికీ ప్రత్తి సరఫరా సక్రమాయి అవుతున్నది.

1880-వ సంవత్సరములో స్థాపించిన కాలికో మిల్లులు భారతదేశంలో నిజమైన పరిశ్రమల మిల్లులన్నవి మొదటివి. ఇవి ఆనాటి మిల్లులతో పోలిస్తే దినమునకు 1,75,000 గజాలంపై ఎక్కువ వస్త్రోత్పత్తి చేస్తున్నవి. నేడు మిల్లులకు కావలసిన ముడిసరుకు సేంద్రియ పద్ధతిలో పండించి ఆధునికమైన పనిముట్లు ఉపయోగించి ఆధునికంగా తోడ్పడుతున్నది

పీలెలు - దోపకులు - పట్టులు
అల్లికపు గుడ్డలు - దోమతెర గుడ్డలు
అల్లిక దారములు - అలంకారపు గుడ్డలు.

కాలికో మిల్లులు

నాణ్యత అభివృద్ధికై నేత నేస్తున్నవి.

CA. 8- Telugu

హోల్‌సేలింగ్ ఏజంట్లు
కరంచంద్ థ్రెండంద్ లిమిటెడ్
బొల్లారం 28, అహ్మదాబాదు.

How to Get the Best Out of Your GARDEN

Whether you own acres or just a backyard, make sure that for all the money, time and labour that you spend, the return is a bumper yield. There is never a doubt when you use Pocha's pedigree seeds, pre-tested and highly germinative—the favourite of wise gardeners for over 60 years.

Pocha's Seeds Satisfy!

Write for free Catalogue

PESTONJEE E. POCHA & SONS LTD. BANGALORE CANTONMENT

DPS 48/1 K.F.S.



గ్రైపెలిక్స్

బిడ్డల అజీర్ణ, ఆంత్ర, లివర, వ్యాధులకు, వక్రాయుధము, బలవర్ధకసంజీవి.

3 సింథెటిక్ మెడికల్ ప్రొడక్ట్స్ ఒంగోలు. మద్రాసు.

స్టాకిస్టు-స్టాండర్డ్ డ్రగ్ & కెమికల్సు కో. పి. టి. మద్రాసు.

ఆంధ్రదేశమున ఏజంట్లు కావలెను.

వసంతకుసుమాకరం

మధుమేహము, రాచకురుపులు, జీర్ణ సుఖవ్యాధులకు అమృతము.

వి దేశములయందు మా ఔషధము వాడబడి ప్రఖ్యాతి గాంచినది. 1 తు॥ రు 25/-

పూర్ణ చంద్రోదయము

క్షయ, శుక్లస్రవము, మేహ ఉదుకురులు, బంగారము కలసియున్నది. 1 తు॥ రు 20/-

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ, ఏలూరు

శాంతి సంరక్షణ పేరిట పౌరహక్కుల అపహరణ

రాష్ట్రప్రభుత్వ శాంతిరక్షకచట్ట సవరణ బిల్లుపై అసెంబ్లీలో నిశిత విమర్శ

చెన్నపట్నం, ఆగస్టు 11: నేడు అసెంబ్లీలో ప్రశ్నాకాలానంతరము ప్రజారక్షణ చట్టముపై చర్చ ప్రారంభించినపుడు, శ్రీ వైద్యనాథయ్యర్ ప్రసంగించుచూ ప్రభుత్వమువారు సవరణ బిల్లు ద్వారా స్వీకరించుచున్న అధికారముల నమలు జరుపువారు సాధారణంగా దోషులన్న విషయమును మరువరాదనిరి. సలహాదారుల పాలనకాలములో వివిధ బిల్లుల ద్వారా వారికి సంక్రమించిన అసాధారణ అధికారములన్నియు, ఈ ఒక్క చట్టము ద్వారా ఈ ప్రభుత్వమువారికి లభించుచున్నవి. స్వాతంత్ర్య సముపార్జనానంతరము, ఇట్టి అసాధారణాధికారముల ద్వారా పాలనచేయు నవసరము కలదని అనుకొనవీలులేదు. అసంతృప్తి కారణములను తొలగింపుడు. ఆహారపదార్థముల ధరలు పెరిగినవి. వాటిని తగ్గించుటకు ప్రయత్నములు జరుగుటలేదు. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత ప్రజలకు సుఖము లేకుండా పోయినది. అన్ని వస్తువుల ధరలు పెరిగినవి. పైగా, భూమి సంస్కరణలను గురించి రెవెన్యూమంత్రి చేయుచున్న అసంబద్ధ ప్రకటనలు మరింత గందరగోళమును సృష్టించుచున్నవి. కమ్యూనిస్టులు జౌర్జన్యకరముగ ప్రవర్తించినచో వారిని శిక్షింపవచ్చును. కాని ప్రజలలో అశాంతిలేనిది కమ్యూనిస్టు ప్రచారం సాధ్యపడదు. అసంతృప్తి చెందినవారిని రెచ్చగొట్టువారిని శిక్షించినంత మాత్రమున, శాంతి స్థాపన జరుగదు. ఒక వ్యక్తియొక్క ప్రవర్తన అనుమానాస్పదమైనదని ప్రభుత్వమువారికి నమ్మకములకలిగినచో, ఆ వ్యక్తిని నిర్బంధింతురుకదా—న్యాయమును సంపూర్ణముగా అమలుపరచిరో లేదో మాత్రమే హైకోర్టువారు చూడగలవురుగదా. కాని ప్రభుత్వమువారి నమ్మకములను తృప్తులను హైకోర్టువారు పరిశోధించి చూచుటలేదు. ఒక వ్యక్తి అనుమానాస్పదమైన ప్రవర్తన కలిగియున్నాడని ప్రభుత్వమువారు నిర్ణయించుటకు తోడ్పడు సక్రమసదతి లేదు. ఒక సబ్ ఇన్‌స్పెక్టరో, లేక హెడ్ కానిస్టేబులో, వ్యక్తులను అనుమానించి, నిర్బంధించవచ్చు. ఇట్టి అనుమానములపై ఇదివరకు కాంగ్రెసువారిని నిర్బంధించిరో మనకు తెలియును. పైగా, అనుమానింపబడినవారికి, మంచినీటినిచ్చుట, భోజనము పెట్టుట, సడ్డలనిచ్చుటకూడా నేరమే ననికూడా సవరణలో చేర్చిరి. మనదేశము ఆతిథ్యమునకు అలవాటుపడినది. శత్రువునకుకూడా మానవ మర్యాదలను జరుపుదురు. ఈ సవరణ చాలా అనర్థదాయకముగానున్నది. నిందితులయొక్క వ్రాతలనుగాని, ప్రకటనలనుగాని, ప్రచురించుట, ప్రచారముచేయుట నేరమని బిల్లులోనున్నది. వారు నిందితులు కాకపూర్వము చేసిన ప్రకటనలుకూడా ప్రచురితములుకావని ఈ అంశపు అభిప్రాయము. వ్యక్తులు నేరస్థులుగా పరిగణించబడకపూర్వము చేసిన ప్రకటనలను తిరిగి ప్రకటించుటకూడా నేరమనుట అన్యాయము. ఈ ప్రకటనలను ముద్రించినవారు కూడా నేరస్థులేననుట దారుణముగా నున్నది. అనేకులు ముద్రాపకులకు, ఇట్టి వివరములు తెలియవు. ముద్రాపకులకు, వార్తాపత్రికలకు, సత్యమైన వార్తలను ప్రకటించు అవకాశములేకుండా జేయుట ఎట్టిదో, కాంగ్రెసువారెరుగుదురు. ప్రజాప్రభుత్వమువారు హిట్లర్ తత్వమునవలంబింపకూడదు. పైగా అభ్యంతరకరమైన దుస్తులనుగాని చిహ్నములనుగాని ధరింపరాదని సవరణచెప్పుచున్నది. ఏవి అభ్యంతర కరమైనవో చెప్పకుండా, ఇట్లు చేయుట సక్రమముగా లేదని అయ్యర్ గారనిరి.

జనాబ్ అబ్దుల్ సలాం ప్రజారక్షణ కార్యక్రమముల నెట్లు జరుపుచున్నారో వివరించుచూ, కృష్ణాజిల్లా కాంగ్రెసువారు తమకు ఇష్టములేని వారినందరిని "కమ్యూనిస్టులని" పేరుపెట్టి అరెస్టు చేయించుచున్నారనిరి.

జనాబ్ రజాఖాన్ మాట్లాడుచూ, ఒక సంస్థను అమాంతముగా నిషేధించి, ఆసంస్థకు చెందిన వారినందరిని అరెస్ట్ చేయుట అన్యాయమనిరి. ఆ సంస్థసభ్యుడు, నిషేధానం తరము కూడా అదే సంస్థలో నున్నచో, వారిని శిక్షింపవచ్చుననిరి.

శ్రీ భావ్యం ప్రసంగించుచూ, ప్రభుత్వమువారు తమ బలహీనతల వలన కమ్యూనిస్టులను బలపర్చుచూ, పైగా అసాధారణాధికారములను స్వీకరించుచుండుట వింతగా నున్నదనిరి. అసలు చట్టమును సంవత్సరము క్రింద ప్రవేశపెట్టిరి. ఈ సంవత్సరములో కమ్యూనిస్టుల నణచలేకపోయిరా? చేతిగాకున్న మార్షల్ లాను పెట్టుడు. అంతియేగాని, ఇట్టి అసాధారణాధికారముల నిచ్చు సవరణలేల? ఇది అపఖ్యాతి కరముగా నున్నది. సామాన్య మానవులకు గూడ ఏవగింపును కల్గించు చర్యలను చేయకూడదని భావ్యంగారు హెచ్చరిక చేసిరి. బీగం అమీరుద్దీన్ కూడా బిల్లును ప్రతిఘటించుచూ మాట్లాడిన తరువాతసభ అల్పాహారములకై లేచెను.

అడ్వకేటు జనరల్

మదరాసు, ఆగస్టు 12: అసెంబ్లీ నిన్న మధ్యాహ్నం సమావేశమయినపుడు అడ్వకేటు జనరలు రాజయ్యరుగారు, చట్టమును గూర్చి ఉపన్యసించిరి. హైకోర్టువారు, నూతనచట్టంలో 16 ఎ. సెక్షనుప్రకారం హెబియసు కార్పసు అధికారం తొలగింపబడినా, తాము జోక్యం కలిగించుకొనుటకు అధికారంలేకపోలేదని తెలిపి యుండిరనిరి. ప్రభుత్వం భద్రంగా నుండకుంటే ప్రజలు భద్రంగానుండలేరు గనుక, ప్రభుత్వ భద్రతకొరకు ప్రస్తుత పరిస్థితులలో కొందరి వ్యక్తిగత హక్కులను తొలగించుట అవసరమనియు, ఆ వ్యక్తి నగౌరవపరచుటకు కాదనియు, చట్టంప్రకారం ప్రభుత్వానికి ఒసంగబడిన హక్కులు దుర్వినియోగపడనని ఎంచుట భావ్యమని హైకోర్టు తెలిపెను. అట్టి అధికారాలెట్టివో యీ సభవారు నిర్ణయించాలి. ప్రస్తుతమున్న అధికారాలు ప్రభుత్వం శాంతి భద్రతలు కాపాడుటకు చాలవు. నేరస్థులకు ఆశ్రయమిచ్చి సహాయం చేయడం నేరంగా యీ చట్టంలో పేర్కొనిరి. ఆ నేరం పీనలుకోడుద్వారా శిక్షించుటకు వీలులేదు.

వైద్యనాథయ్యరు:-డిటెన్యూలకు ఆహారమిడి ఆశ్రయమిచ్చుట నేరమని 2 సెక్షనులో అన్నారుకదా, నేరస్థుని దాచియుంచుటకే అట్లు అన్నంపెట్టరని రుజువు కావక్కరలేదా?

రాజయ్యరు:-అతడు నేరస్థుడని తెలిసి అన్నంపెట్టి తానే ఆశ్రయ మిచ్చినవాడు కూడ నేరస్థుడనగని అర్థం. రహస్యకుట్రల నేరంకూడ పీనలుకోడు క్రిందకురాగలదు. కనుక యీ సవరణచట్టం అవసరమనిరి.

వైద్యనాథయ్యరు:-4 వ క్లాజులో డిటెన్యూల ప్రకటనలు ప్రచురించుట నేరమన్నారు. అది ఎపుడెక్కడ చేసిందేనా అని అర్థంకాదా?

మంత్రి మాధవమీనన్‌గారు, అడ్వకేటు జనరలుగారు పాలసీగూర్చిన సమాధానం చెప్ప వీలులేదనియు, తాము చెప్పెదమనియు చెప్పిరి.

డా॥ సుబ్బరాయనుగారు శాసనసభ సమావేశమయియుండగ, దాన్ని రద్దుచేసి గవర్నరుచేత మరునాడు ఆర్డినెన్సు చేయించుట ప్రజాప్రతినిధిపాలన కానేరదు, నిరంకుశత్వ మనిపించుకొననిరి. శాసనసభ సమావేశం కానపుడే ప్రమాదపరిస్థితులేర్పడినచో గవర్నరు ఆర్డినెన్సులు చేయవచ్చని అధికార మివ్వబడెను. వివిధ రాష్ట్రాలు యిటువంటి తొందరశాసనాలు చేయుచున్నారని పండిత నెహ్రూగారు, యీపూరు వచ్చినపుడు మందలించి యుండిరి. ప్రమాదకరమగు నేరస్థులను శిక్షింపవచ్చునుగాని, కారణంలేనిది ప్రజలకున్న హక్కులను తొలగించరాదు. (వినుడు, వినుడు) గాంధిగారి సిద్ధాంతములను మనం మరువరాదు. వ్యక్తుల హక్కులు తొలగించునపుడు వారు ఎట్లు భావిస్తారని యోచించాలి. ఇట్టి చట్టానికి అవసరముందని అంగీకరిస్తాను. నూతనప్రభుత్వం బుడుంగమనకుండా, కుట్రలను అణచడం అవసరమే. కాని తగినపద్ధతులను అనుసరించాలి. నిర్బంధాలు అవసర మున్నాయో లేదో నిర్ణయించి సలహాచేయుటకు ఒక సలహా సంఘమును నియమించాలి. న్యాయ విచారణకు అవకాశంయివ్వాలి. మంత్రులతో బాటు నేను తప్పుచేసినట్లే ఎంచుచున్నాను. అదివరకు నిర్బంధించబడినవారి నేరాలు, పరిష్కర్తలచే పూర్తిగ విచారించుటకుముందే కొందరిని విడుచవలసివచ్చింది.

"ఈ చట్టానికి 5 సం॥ల ప్రాయం యిచ్చుట అనవసరం. 5 సం॥ ఒక శాసనసభ జీవితకాలం. 2 సం॥లు చాలును. కాంగ్రెసుపార్టీకి అధిక సంఖ్యాబలం వుండికనుక, అవసరమయినపుడు తిరిగి ఈ అధికారం స్వీకరించవచ్చును. హైకోర్టువారికి "హెబియసు కార్పసు" అధికారం స్వతహాగా నుందని అదివెవరు తొలగించలేదని చెప్పినందున, దాన్ని తొలగించుట 16 ఎ. క్లాజు యీ చట్టంలో తొలగించుట సంతృప్తికరంగా నుండి.

"ప్రభుత్వంవారికి సంతృప్తికరమగు కారణం అగుపడినపుడు" అనుటకు బదులు "తోచిన"చో అని మార్చుట సబబు కాదనియు, ప్రభుత్వానికి స్వీకరముక్కు సరిగా లేదని తోచినచో అతన్ని అరెస్టు చేయుటకు యీ క్లాజు అధికార మిచ్చునని యు, చెప్పిరి. (నవ్వు) ఇండియా ప్రధాని నెహ్రూ చెప్పినట్లు వ్యక్తుల హక్కులు తొలగించునపుడు బాగా అనేకసారులు ఆలోచించాలనియు, డా॥ సుబ్బరాయనుగారు తెలిపిరి.

ఎం. ఎం. ఇబ్రహీంగారు చట్టాన్ని ఎదిరించిరి. ఎం. ఎస్. మజీదుగారు యితర పార్టీలన్నింటిని అణచి వేయును దేశంతో ప్రభుత్వంవారు యీ చట్టం చేయుచున్నట్లుందనిరి. కొట్టిమంది తప్పు చేసినందున, వేలకొలది జనుల వ్యక్తిగత హక్కులను అణచివేయరాదు. ప్రభుత్వం వారు అర్డినెన్సుగాంచి శాసన సభను మోసగించిరని తెలిపి, ముస్లిములీగువారు ప్రభుత్వం యడల భక్తి విశ్వాసములు కలిగియే యున్నారని నుడివిరి.

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు, ఇట్టి చట్టానికి అవసరం లేదు బాగా లేదాయనియే ఆలోచించా లనిరి. ప్రభుత్వాన్ని కూలద్రోయదలచిన వ్యక్తులనుగాని సంస్థలను గాని ఎట్టి ప్రభుత్వం సహించదు. 1947 లో నుండిన కమ్యూనిస్టు ప్రమాదానికి తోడు యిపుడు హైదరాబాదు ఉపద్రవం కూడ వచ్చింది. వ్యక్తి స్వాతంత్ర్యం అనగా అందరి వ్యక్తుల స్వాతంత్ర్యం సరిసమానంగా కాపాడాలి. ఇతరుల స్వాతంత్ర్యం అరికట్టు వ్యక్తుల చర్య లరికట్టాలి. 60 లక్షల ముస్లిము లుండగా ఎందరిని అరెస్టుచేసిరి. మా జిల్లాలో 5 గురే. కర్నూలు 60 మించి అరెస్టుకాలేదు. అందుచే ముస్లిములపైనే యీ చట్టం ఉద్దేశించబడినదనుకోరాదు. ఆర్. ఎస్. ఎస్. లో 400 మంది అరెస్టయిరి. ముస్లిము నాయకులట్లు భయపడరాదు, తమ మతస్థులను భయ పెట్టరాదు. రోంగ ప్రతి వ్యక్తి పోలీసువారిని భయపడ్డట్టుంది ముస్లిముల పై ఖరి. ప్రభుత్వంవారికి "తోచిన"చో అనడానికిని తృప్తికరమగు కారణమున్నపుడనడానికి అట్టి భేదంలేదు కనుక, సవరణకు ప్రభుత్వంవారు అంగీకరించినా లోపం లేదనిరి. నేరస్థునికి భోజనంపెట్టుట కూడ నేరమే అనుటలో తప్పులేదనిరి. ఈ చట్టం చాల అవసరమయిందని ప్రజలంతా భావించుచున్నారనిరి.

మెయిద్దీను కుట్టిగారు చట్టము నెదిరించుచు మలబారులోని పరిస్థితులను తెలిపిరి. ప్రభుత్వంవారి చర్య "డిసిటిపులు" మోసంగా నెంచవచ్చునే సరికి ఆర్. సుబ్బయ్యరుగారు ఆమాట శాసన సభలో వాడదగింది కాదని ఆక్షేపించిరి. అధ్యక్షుడు ఆక్షేపణీయమే అనేసరికి కుట్టిగారామాట ఉపసంహరించుకొనిరి. హైదరాబాదు ఉపద్రవం వలన యీ చట్టం చేస్తున్నామంటున్నారు. మలబారు హైదరాబాదుల కెంతో దూరంగదా, అక్కడెందుకు అమలు జరిపిరనిరి.

శ్రీ వేదరత్నం పిళ్లే సవరణను బలపరచుచూ, ఈ చట్టముయొక్క అవసరము కృష్ణా, తంజావూరు, మలబారు మండలములందే ఉత్పన్నమైనదనిరి. అనుమానాస్పదులను పోలీసులు అరెస్టుచేసి తీసికొనుపోవుచున్నపుడు, సాయుధ కమ్యూనిస్టులు వారిని విడుదల చేసికొని పోయిన సంఘటన లనేకములున్నవి. ఇది చూడ, ఒక సంపూర్ణ సాయుధ సంఘమువారు ప్రభుత్వమును కూలద్రోయ సమాయత్తులగుచున్నట్లు తెలియుచున్నది. గ్రామ సీమలందు ఈ సంఘము వారి చర్యలు అతి భీకరహముగా నున్నవి. ప్రభుత్వమువారికి సరియైన వార్తలు కూడా వచ్చుటలేదు. గ్రామాధికారులకు బెదిరింపు లెక్కువగ చున్నవి. అట్టిచో, ప్రతివారిని విచారణకు పెట్టి, సాక్ష్యమును బహిరంగముగా సేకరించుట కష్టము. కాబట్టి ఇట్టి చట్టము అత్యావశ్యకమని వేదరత్నంగారనిరి.

శ్రీ సి. కె. గోవిందన్ నాయర్ ప్రసంగించుచూ, మలబారులో కమ్యూనిస్టుల అఘాయిత్యములకు అనేకులు తమ ప్రాణముల సర్పింపవలసి వచ్చినదనిరి. ప్రజానీకమును, రక్షించుటకై, కొందరు వ్యక్తుల స్వాతంత్ర్యము నరికట్టక తప్పలేదు. ఈ కమ్యూనిస్టులను అణచుటకు ప్రజానీకము చాలా తోడ్పడుచున్నది; ఇంత దౌర్జన్యకార్యక్రమమును ఒక్క పోలీసులే అణచలేరు. ఉత్తర మలబారులో ఇంత జరుగుచున్నను, కొందరు కమ్యూనిస్టులు విడుదల చేయబడిరి. వారు తిరిగి తమ విద్రోహచర్యలను సాగించుచున్నారు. ఇక్కడ ఒక చైనా నాటకము నాడ ప్రయత్నించుచున్నారు. ఈ చట్ట మిట్టి సమయములో అత్యంత సహాయకారిగా నుండగలదని నాయరుగా రనిరి.

జనాబ్ మహమ్మద్ ఇస్మాయిల్ బిల్లును ప్రతిఘటించుచూ, ప్రజారక్షణచట్టమును అమలుపరచుటలో వ్యక్తి మర్యాదనుగాని, ప్రజాస్వామ్య మర్యాదలనుగాని, అధికారులు పాటించుట లేదనిరి. ఇట్టి చట్టము కంటె, నేరస్థులను శిక్షించుటకు సాధారణ శాసనములు చాలు ననిరి.

మంత్రి శ్రీ మాధవమీనన్ విమర్శలకు సమాధానము చెప్పుచూ, ప్రతిసభ్యుడు ప్రజారక్షణచట్టమును గురించి మాత్రమే విమర్శించి రనిరి. ప్రస్తుతము సవరణబిల్లుపై మాత్రమే మాట్లాడవలసియున్నది. శ్రీ వైద్యనాథయ్యర్ తప్ప మరెవ్వరునూ అసలు విషయమై మాట్లాడలేదు.

ఈ శాసనమునుగురించి డా॥ సుబ్బరాయన్‌గారు చెప్పినది వారి వ్యక్తిగతాభిప్రాయం కావచ్చుననీ, వారు హోంశాఖా మంత్రిగా వున్నప్పుడు ఇట్టి శాసనమునే ప్రతిపాదించినారనియూ, అందువల్ల వారు చెప్పినది సలహాగా అంగీకరించుచూ, అందులో తీవ్రవిమర్శన లేదనియూ చెప్పిరి.

శాసనసభ సమావేశమును అకస్మాత్తుగా వాయిదా వేసి ఆర్డినెన్సు జారీచేయుటలో, ఇట్టి సవరణ శాసనమును శాసనసభ ఆమోదించగలదని ప్రభుత్వం విశ్వాసం చూపినదే కాని, శాసనసభ సాక్షులకు భంగకరంగా ప్రభుత్వం చర్యలు తీసుకొన ఉద్దేశించలేదని చెప్పిరి.

ఆర్డినెన్సులనుగురించి ప్రతికూలపక్షము వారెప్పుడూ తీవ్రవైఖరి అవలంబించుటలో ఆశ్చర్యము లేదనియూ, అంతమాత్రమున ప్రభుత్వం అక్రమంగా ప్రవర్తించుచున్నదని చెప్పుటలో అర్థము లేదనిరి.

అరెస్టు చేయవలసినవారిని అరెస్టు చేయుట దుర్ఘటమైనది. సామాన్య శాసనము వల్ల సాధ్యము కాకపోయినందున ప్రభుత్వం అసాధారణాధికారములను తీసుకొన్నదని మంత్రిగారు చెప్పిరి.

ప్రజాశాంతి రక్షణశాసనం (1947) ప్రకారం జారీచేయబడిన ఉత్తరువులను న్యాయస్థానములు అధిక్షేపించరాదనివిధించబడింది. దీనిని హైకోర్టు అక్రమమని చెప్పలేదు. అరెస్టు చేయుటకుగల కారణములను తెలుపవలదని హైకోర్టు నిర్బంధించజాలదు. అదికూడా సక్రమశాసనమేనని హైకోర్టు అంగీకరించింది. కాని అరెస్టుచేయవలసినవారిని తిరిగి పారిపోవుటకు అవకాశం లేకుండా చేయుటకు అసాధారణాధికారములు వినియోగించుకొనక తప్పలేదు.

ఏ మతానికి చెందినవారిపైకాని ఏ పక్షానికి చెందినవారిపైకాని ప్రభుత్వానికి అనుమానమున్నట్లు ఎక్కడా వ్యక్తపనబడకపోయినప్పటికీ కొందరు సభ్యులు ప్రభుత్వం అనుమానించు చున్నదని నిందించిరి. మహమ్మదీయులను ప్రభుత్వం అనుమానించుట లేదు. కాని దేశంలో అనుమానమున్నదని మంత్రిగారుచెప్పిరి. ముస్లింలీగ్ రాజకీయాలు, ద్విజాతివాదం ఈ అనుమానాలకు హేతువులు. అట్టిఅనుమానమునకు ముస్లింలీగ్ సభ్యులే కారకులు. పాకిస్తాన్ విభజన అయిన తరువాత కూడా ఇప్పుడీ దేశంలో మహమ్మదీయులు భారతి జాతికంటె భిన్న జాతి అని తలుచుచున్నారా? అట్లు తలుచుచున్నచో, వారిని అనుమానించుట న్యాయమే. లేనిచో వారిని అనుమానించుచున్నట్లు వారెందుకు తలచవలెను? ఇట్టి అనుమానము సంగతివారే చెప్పుచున్నారు. మహమ్మదీయులను ప్రభుత్వం పీడించుచున్నదని శాసనసభలో ముస్లిములీగ్ సభ్యులు దుష్ప్రచారం చేయుచున్నారు. దృఢహేతువులపై కొందరిని అరెస్టు చేసినచో ఈ సభ్యులెందుకు విమర్శించవలెను. ఇప్పుడు నిర్బంధంలోవున్న మహమ్మదీయులను (దాదాపు 30 మంది మాత్రమే) అనుమానించుటకు ప్రభుత్వానికి తగు హేతువులున్నవి. ఇట్టి విషయమును పురస్కరించుకొని వందలాది మహమ్మదీయులు కారాగారములో స్రుగ్గచున్నారని సభ్యులు శాసనసభలో ప్రచారం చేయుటలో అర్థమేమి? ఇట్టి వైఖరియే అనుమానములకు హేతువని మంత్రిగారు చెప్పిరి.

ఇట్టి శాసనమును ప్రజలు కోరుటలేదని ప్రతికూలపక్ష సభ్యులు చెప్పుట తప్పని మంత్రిగారు చెప్పిరి. మలబారులో ప్రజలు కమ్యూనిస్టు ప్రతికూలాందోళన ప్రారంభించి, ఇట్టి శాసనము కావలెనని చెప్పిరని తెలియచేసిరి.

ఈ శాసనమును అవసరమైనచో అయిదు సంవత్సరములు అమలుపరచుటలో ప్రమాదమేమీ లేదనియూ, ప్రభుత్వ ప్రకటనపైనే ఇది అమలుజరుగుననీ అందువల్ల సంకోచించ నవసరం లేదనీ మంత్రిగారు చెప్పిరి. ప్రభుత్వాని కిట్టి అసాధారణాధికారాలను తీసుకొనుటలో దురుద్దేశమేమీలేదనీ, ఎప్పటికప్పుడు పరిస్థితిని ప్రభుత్వం పరిశీలించుచుండగలదనీ చెప్పిరి. కాని వైద్యనాథయ్యర్‌గారి కోరిక సవ్యమైనదే కాబట్టి అమలుపరచుకాలమునకు 3 సంవత్సరములకు తగ్గించుటకు అంగీకరించగలరని మంత్రిగారు చెప్పిరి.

శాంతిభంగకరమగు చర్యలలో పాల్గొనుచున్నవారినే కాకుండా, పాల్గొనగలరను అనుమానించబడినవారికికూడా ఈ శాసన నియమములు వర్తించున్నట్లు మాధవమీనన్‌గారు ఒక సవరణకు ప్రతిపాదించిరి.

పత్రికలనుగురించిన నియమములు పత్రికాస్వాతంత్ర్యమును అరికట్టుటకు కాదని మంత్రిగారు చెప్పిరి. స్వాతంత్ర్య సాధనలో పత్రికలు ప్రశంసకు లోపమైనపాత్ర వహించినవని అంగీకరించుచూ, కొన్ని పత్రికలు మాత్రము దురుద్దేశముతో వార్తలు ప్రచురించుచున్నవనీ, అట్టి వానిపై కొంత నిర్బంధం విధించవలసిన అవసరం ఉన్నదనీ మంత్రిగారు చెప్పిరి. శాసనమును సెలక్టుకమిటీ పరిశీలనకు సమర్పించవలెనని అబ్దుల్ హమీద్ ఖాన్‌గారు ప్రతిపాదించిన సవరణను అంగీకరించనజాలరని మంత్రిగారు చెప్పిరి.

హమీద్ ఖాన్‌గారు తమ సవరణపై చర్చకు సమాధానమిచ్చుచూ మహమ్మదీయులు ప్రభుత్వమునను మానించుటకు తగు హేతువు లున్నవనిరి. ప్రభుత్వోద్యోగులలో మహమ్మదీయులపట్ల అనుమానం స్పష్టంగా వ్యక్తమౌతున్నదనిరి.

మత విద్వేషములకు ఇప్పుడికమట్టుబెట్టి అనుమానములు మానవలెనని హమీద్ ఖాన్‌గారు అనిరి. సర్వమతాలవారినీ సోదరులుగా తాము పరిగణించుచున్నామనిరి.

శ్రీ గోపాలరెడ్డి: ఈ సహనం గత ఆగస్టు 11 వ తేదీని (1947) ఉన్నట్లయితే పరిస్థితులిప్పుడు మేలుగా ఉండేవి.

అప్పుడుకూడా తాము సర్వమతాలవారినీ సోదరులుగానే పరిగణించినారనీ, మత విద్వేషములకు ద్విజాతివాదమునకూ దారితీసినది ముస్లింలీగ్ వైఖరి హేతువు కాదనీ, ఇతరుల మతకురుల విద్వేషపూరితమైన విధానములు, సంఘ వ్యవస్థలూననీ చెప్పిరి. ఇప్పుడు ద్విజాతివాదమును మట్టుబెట్టి ముస్లింలపై అనుమానములు మానవలెనని హమీద్ ఖాన్‌గారు చెప్పిరి.

హమీద్ ఖాన్‌గారు సవరణ నుపసంహరించుకొనిరి.

తరువాత బిల్లు క్లాజు వారీగాచర్చించబడింది.

మొదటి క్లాజులో "ఈ శాసనం ఆగస్టు 22 మొదలు అమలు జరుగవలెనని" అను మాటలను చేర్చవలెనని మంత్రి మాధవమీనన్‌గారు ప్రతివాదించిన సవరణ ఆమోదించ బడింది.

శాసనం ఒక్క సంవత్సరమే అమలు జరుగవలెనని రజాఖాన్‌గారు ప్రతిపాదించిన సవరణ అంగీకరించ బడలేదు. అవసరమైనచో తిరిగి వచ్చే సంవత్సరం సమీక్ష చేయవచ్చునని రజాఖాన్‌గారుసూచించిరి.

తరువాత ఈ శాసనం అమలులో ఉండవలసినది అయిదు సంవత్సరములకు బదులు రెండు సంవత్సరము లుండవలెననీ వైద్యనాథయ్యర్‌గారు 2వ క్లాజుకు సవరణ ప్రతిపాదించిరి. మూడు సంవత్సరములకు ప్రభుత్వం అంగీకరించ గలదని మంత్రిగారు చెప్పిరి. అవసరమైనప్పుడెల్ల ప్రభుత్వం శాసన సభలో సమీక్ష చేయగలవని వాగ్దానమిచ్చిరి, సవరణను శాసనసభ ఆమోదించింది

తరువాతి క్లాజులకు చాల సవరణలు ప్రతిపాదింపబడినవి.

కాని నాలుగైదు చిన్న సవరణలు మాత్రం అంగీకరింప బడినవి. స్వల్ప సవరణలలో శాసనం సభ ఆమోదమును పొందినది. మూడవ పర్యాయం చర్చలో పాల్గొన్న అబ్దుల్ హమీద్ ఖాన్, రజా ఖాన్, సలాం, అన్వర్‌గార్లు శాసనమును అమలు పరచుటలో ప్రభుత్వం తగు జాగ్రత్త వహించవలెననియు, ఈ అధికారములు దుర్వినియోగం కాకుండా జాగ్రత్తవహించవలెననియు చెప్పిరి. మధ్యాహ్నం 2-30 మొదలు రాత్రి 10-30 వరకూ ఓపికతో కూర్చొని శాసనమును ముగించినందుకు సభా నాయకులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సభ్యులను అభినందించిరి. శాసనమును సభ ఏకగ్రీవముగా ఆమోదించినది. తిరిగి రేపు మధ్యాహ్నం 12 గంటలకు స్పీకర్ వాయిదా వేసిరి.

నవభారతం

[స్వాతంత్ర్యంలో మనం గడిపిన సంవత్సరం]

రచన: శ్రీ సీతారాజు సుబ్రహ్మణ్య శర్మగారు.

100 పేజీలు: వెల రూపాయి న్నర

స్వాతంత్ర్య దినోత్సవంనాటికి వెలువడుతున్నది.

ప్రతులకు: సుదర్శన పబ్లిషర్స్. 10/3, తంబు చెట్టి వీధి, మద్రాసు 1.

స్వాతంత్ర్యోత్సవంలో సమత

దవిని మీ బంధు మిత్రులానం దిస్తారు.

సాలుసరి రు 4 చొ॥ నేడే చందాలుపంపండి.

Manager SAMATA, Madras 8.



ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్ మదరాసు 17



I. E. W. పంకాలు మిక్కిలి పేరుపొందినవని అందరు ఎరిగిన విషయమే. గనుకనే యెల్లరు వాటినే కోరుచున్నారు. కాని, అది అందరికి యేకకాలములో దొరకుట దుర్లభమైనను, కొంత కాలము వేచియుండి, వాటినే కొనుట పుత్తడుమైయుంటున్నది.

ఇండియా భారత్

పంకాలు

THE INDIA ELECTRIC WORKS LTD.

'CHATHATH BUILDINGS', MOUNT RD. MADRAS.



నేటిదర్శనములు

వర్షమాపకాలు.

[illegible]

ది సిమెంటు మార్కెటింగ్ కం. ఆఫ్ ఇండియా లి.

గంటల పంచాంగం

సర్వధారి సం॥ శ్రావణ శు॥ నవమి
1948 సం॥ ఆగస్టు 13 శుక్రవారం
శు॥ నవమి ప 1.3 అనూ ప 3-36 వర్జ్యం రా 9-32 ల 11-14 కు. వరలక్ష్మీవ్రతం.
శు॥ దశమి ఆగస్టు 14 శనివారం
శు॥ దశమి ప 1-47 జ్యే సా 5-2 వర్జ్యం రా 1-40 ల 3-24 కు.

ఆంధ్రపత్రిక
సర్వధారి సం॥ శ్రావణ శు॥ నవమి గురువారం

ప్రజారక్షణ చట్టము

మద్రాసు ప్రజారక్షణ చట్టమును సవరించుచూ ప్రతిపాదింపబడిన బిల్లును రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించినది. కౌన్సిల్‌చే ఆమోదింపబడిన తరువాత ఈనెల 22 న అమలులోనికి రానున్నది. ఈ చట్ట కాలపరిమితిని 5 సం॥ల నుండి 3 సం॥లకు తగ్గించుట, దానిని పురస్కరించుకొని ఉత్తరువులను జారీ చేయుటలో ప్రభుత్వ "అభిప్రాయము" "అనుదానికిబదులు ప్రభుత్వము "తృప్తి చెందిన" అను మార్పు, ఆమోదింపబడిన సవరణలందు ముఖ్యమైనవి. కేవలము "అభిప్రాయము" అని ఉండుటకన్న "తృప్తిచెందిన" అను మాట లున్న మంచిదని సవరణ ప్రతిపాదించిన వైద్యనాథయ్యరు గారు వాదించిరి. "అభిప్రాయమనిన" దాని నెవరు కాదనుటకు వీలు లేదని, "తృప్తి చెందు"టకు కొన్ని కారణములు చూపవలసియుండునని శ్రీ వైద్యనాథఅయ్యరు గారు తెలిపిరి. ఈ తారతమ్యము ఆచరణలో ఎంతవరకు సాధ్యమో, అనుష్ఠింపబడునో చెప్పుట కష్టము. చట్టము ననుసరించి ఆజ్ఞలను జారీచేయు ప్రభుత్వము ఈ రెండు పదములకు శ్రీ వైద్యనాథయ్యరుగారు చూపిన తారతమ్యమును గమనించినగాని ఫలిత ముండదు. "తృప్తి" అనుదానికి కారణము లెలా అవసరమో "అభిప్రాయము"నకు అదే విధముగ అవసరము. అభిప్రాయ మనునది ఏ విధమైన ఆస్కారము లేకయుండుటకు వీలులేదుకదా? ప్రథమమున ఉన్న "తృప్తి" అను పదమును తొలగించి "అభిప్రాయ" మను పదమును చేర్చుట అవసరమని తలచి ఇప్పుడు మొదటిదానినే ఉంచుటకు అంగీకరించుట, సవరణను ప్రతిపాదించినవారి వ్యాఖ్యానమును అంగీకరించుటవల్లనో లేక ఏది ఉన్ననూ ఒకటేనని అర్థమో? అయితే అభిప్రాయము కలుగుటకు ఎట్టి కారణము అవసరములేకనే వట్టి విరోధభావము మాత్రము చాలును. అట్టిభావమును పురస్కరించుకొని ఈ చట్టముక్రింద చర్య తీసుకొను ప్రమాదములు ఏర్పడకుండ ప్రభుత్వము జాగ్రత్త వహించవలసి యున్నది. శాసనసభలో జరిగిన విమర్శ భావము చాలవరకు ఇదే.

న్యాయశాఖా మంత్రి మాధవ మీనన్‌గారు ఇంత తీవ్రమైనచట్టమును చేయు అవసరము ఎందుకు కలిగెనో వివరించిరి. ఆయన చెప్పినట్లు దేశములో అసాధారణ పరిస్థితు లేర్పడినవి. కొన్ని జిల్లాలందు కేవలం అరాజకమే సాగుచున్నది. దీనికి హైదరాబాదు సమస్య, రజాకార్ల దాడులు తోడైనవి. మంగళవారమునాడు భారత ప్రభుత్వము హైదరాబాద్‌ను గురించి ప్రచురించిన శ్వేతపత్రంలో రాష్ట్రములందు రజాకార్ల ఏజంట్లు వ్యవహరించుచున్నట్లు తెలుపబడెను. ఇది ఆధారములేని నిందకాదని అనేక బహిరంగ సంఘటనలే రూఢిచేయుచున్నవి. భారత ప్రభుత్వమునకు నైజాం ప్రభుత్వమునకు సంఘర్షణ వచ్చిన అయిదు సంవత్సరముల వరకు భారత దేశము మతకలహములకు లోనుకావలసియుండునని హైదరాబాద్ ప్రధాని లాయకాలీ గారే తెలిపిరి. తమతోనేగాక, పాకిస్థానుతోకూడ భారత ప్రభుత్వసంబంధములు సరిగనుండవని ఆ పరిస్థితి తమకు ఉపయోగకరముగ నుండగలదని వారూహించు చున్నట్లు భారత ప్రభుత్వము ప్రకటించిన శ్వేతపత్రముద్వారా వెల్లడి అయినది. యథాతథ ఒడంబడికకు నైజాము ప్రథమమున ఒప్పుకొనలేదట. అపుడు "ప్రస్తుతము ఈ తాత్కాలిక ఒడంబడికకు ఒప్పుకొనిన ఒక విధంగా శాంతి అనేది లభ్యమగుననీ, ఈ లోపల ఉభయ అధినివేశముల సంబంధములు ఎలా ఉండునో చూచి, ఆ తరువాత మనము స్వతంత్రవైఖరిని ప్రదర్శించుటకు సిద్ధపడవచ్చునని ఆయన సలహాదారులు నచ్చచెప్పిరి" అని శ్వేతపత్రము తెలియజేసినది. దీనినిబట్టి హైదరాబాద్ ఆలోచనలు ఎంతవరకున్నవో, పరిస్థితి ఏవిధముగ మారునని ఆలోచించుచున్నారో తెలియగలదు. పాకిస్థానుకు భారతదేశమునకు సంబంధములు చెడునని వారూహించుచున్నట్లు బోధపడుచున్నది. పాకిస్థాన్ హైదరాబాదుకు ప్రోత్సాహమిచ్చుచున్నట్లు సిడ్నీ కాటన్ విమాన ప్రయాణము వెల్లడిచేసినది. హైదరాబాద్‌పట్ల సానుభూతి కలిగినవారు రాష్ట్రములో అనేకులు లేకపోలేదు. దేశవిభజన జరిగినప్పటికీ ఈ ప్రాంతమున ద్విజాతి సిద్ధాంత అభిమానులకు ఇంకనూ హృదయ పరివర్తన అనునది ఏర్పడలేదు. హైదరాబాదు దక్షిణ పాకిస్థానుకు దారితీయునని ఆశించెడివారు లేకపోలేదు. కాబట్టి ఈ పరిస్థితిలో ప్రభుత్వమునకు అసాధారణ అధికారములు ఉండుట తప్పనిసరి. అసాధారణ పరిస్థితికి అసాధారణ అధికారములు అవసరము. అయితే ఆచరణలో నిరపరాధులపైని ప్రయోగింపబడకుండ మాత్రము ప్రభుత్వము గట్టిజాగ్రతను వహించవలసియున్నది. ప్రజారక్షణబిల్లు ప్రభుత్వమునకు ప్రమాద భూయిష్టమైన అధికారములనిచ్చుచున్నది. దానిని జాగ్రత్తగ ప్రయోగించుటలోనే ఇట్టి అధికారములను పొందుటకు అర్హతను సంపాదించవలసియున్నది. అనేక సందర్భములందు అధికారులు విచక్షణ లేక వ్యవహరించినట్లు ఆరోపణలు చేయబడినవి. కాబట్టి ఈ చట్టము ఏ విధముగ ప్రయోగింపబడుచున్నదో కొన్ని నెలల కొకసారి విచారించుటకు జిల్లాలందు ఉన్నతన్యాయాధికారులతో కూడిన ఒక సంఘము నేర్పరచిన బాగుండును.

సోవియట్ నౌకాదళ అభివృద్ధి ప్రయత్నాలు

మాస్కో, ఆగస్టు 11 : సోవియట్ రష్యా బ్రహ్మాండమైన నౌకాబేళమని, జలాంతర్గాములు అంటూ ఓంప్రథమంగా రియూతైనవి రష్యాలోనే అని చూస్తూ సోవియట్ రష్యా ఈ నాడు మూత్న, యుద్ధనౌకలను, నౌకాకేంద్రాలను, ఆయుధాలను తయారు చేస్తున్నదని రష్యన్ నౌకాదళ వ్యవహారాల అడ్మిరల్ యుమాషేవ్ సోవియట్ నౌకాదళదినోత్సవ సందర్భంలో ప్రకటించారు.

భాషారాష్ట్ర పరిశీలన సంఘం

ఆగస్టు 29-న విశాఖపట్నానికి ఆగమనం

చెన్నపురి, ఆగస్టు 12 : రాజ్యాంగపరిషత్తు నియమించిన భాషాప్రయుక్తరాష్ట్ర పరిశీలన సంఘసభ్యులు ఈనెల 29-వ తేదీన విశాఖపట్నం రాబోతున్నారనీ, అక్కడనుంచి తర్వాత చెన్నపురికి వస్తారని వారిఎదుట సాక్ష్యం ఇచ్చుటకు మద్రాసు ప్రభుత్వం 25 మంది ప్రముఖులకు ఆహ్వానములను పంపినదని తెలియుచున్నది.

ఆంధ్రప్రాంతీయ సలహాదారుగా నియమింపబడిన రామకృష్ణరాజు (కౌన్సిల్ అగ్రగణ్యుడు) గారిని ఆగస్టు 29-వ తేదీకి విశాఖపట్నం రావలసిందని పరిశీలనసంఘ సభ్యులు కోరినట్లుకూడా తెలుస్తున్నది. వీరితో ఆరోజున తొలి సంప్రతింపులు జరిపి భవిష్యత్కార్య ప్రమాణ్ని నిర్ణయిస్తారట.

జెరూసలెంలో తిరిగి కాల్పులు ప్రారంభం

ఉభయపక్షాలకు మధ్యవర్తి బెర్నాడోట్ హెచ్చరిక

జెరూసలెం, ఆగస్టు 11 : జెరూసలెం నగరములో పలుతావుల, యూదు అరబ్ పక్షములు తిరిగి కాల్పులు ప్రారంభించినవి. యుద్ధవిరమణ ఉత్తర్వును ఉల్లంఘించి, తిరిగి కాల్పు సాగించుకొనుచున్నట్లయితే, నేను కఠినముగా వ్యవహరించవలసివచ్చును సుమా అని ఐక్యరాజ్యసమితి మధ్యవర్తి బెర్నాడోట్ ఉభయపక్షములకు హెచ్చరిక చేసెను. జెరూసలెంలో శతఘ్ని కాల్పులు విరమింపబడకపోయిన పరిస్థితిని భద్రతామండలి దృష్టికి తెచ్చెదని బెర్నాడోట్ యీరోజు ప్రకటించెను. "నేను పరిహాసమునకనుటలేదు. నేను అవసరమైతే మొరటుగా గూడా వ్యవహరించగలనని ఉభయపక్షములు తెలుసుకోవలెను" అని బెర్నాడోట్ అనెను.

ఏ పక్షమున కాపక్షము ఎరుటిపక్షము ముందుగా కాల్పులు ప్రారంభించినదని నిందారోపణలు చేయుచున్నది. కడచిన రాత్రంతా జెరూసలెంలో పలుచోట్ల కాల్పులు సాగుచునే వున్నవి. పరిస్థితిని యావత్తు భద్రతామండలికి నివేదించులని నడిగా ఆదేశించుచూ, జెరూసలెంలో తన తాలూకు ముఖ్యపరిశీలకుడైన కర్నల్ ఫ్రాంక్ బెగ్లీని, బెర్నాడోట్ లేక్‌సక్సెస్ పంపెను. బెర్నాడోట్ యీ రాత్రికి హైఫాకు తిరిగివచ్చును. అటనుండి శుక్రవారంనాడు స్వీడన్‌కు బయలుదేరిపోవును.

జెరూసలెంలో, ఎరుటిపక్షం కాల్పులు సాగించినా ప్రతిక్రియగా కాల్పులు సాగించకూడదని, బెర్నాడోట్ ఉభయపక్షములకు ఒక ప్రతిపాదన సూచించెను. యిందుకు అరబ్బులు ఒప్పుకొనిరి. యూదుల సమాధానము యింకా సమితి మధ్యవర్తి కార్యాలయమునకు అందలేదు.

జెరూసలెం నగరం ధ్వంసం గాకుండా నివారించవలెనంటే, నగరమునుంచి అరబ్ దళమును ఉపసంహరించుటే మార్గాంతరమని, స్థానికంగా నగరంలో వున్న అరబ్బులు పోరాటము చేయుటలేదని జెరూసలెం యూదు మిలిటరీ గవర్నర్, బెర్నాడోట్‌కు సూచించెను.

అరబ్ కాందిశీకులు

సిరియా లెబనాన్, ఈజిప్టులలో ప్రస్తుతం తలదాచుకొంటున్న పాలస్తీనా డాక్టర్లందరూ, ముందు ముందు అరబ్ సైన్యంలో పనిచేయునిమిత్తం, 10 రోజులలోగా తమ పేర్లను రిజిస్టర్ చేసుకొనవలెనని అరబ్ అధిష్ఠాన సంఘం ఉత్తర్వు చేసినది.

న్యూయార్క్‌లో అరబ్ అధిష్ఠాన సంఘ కార్యాలయము నుమూసివేసి వెంటనే స్వదేశమునకు తిరిగి రావలసిందిగా అక్కడి తమ ప్రతినిధి జమాల్ హుసేనీని అరబ్ అధిష్ఠాన సంఘం ఆదేశించినది.

అరబ్ కాందిశీకుల పోషణ నిమిత్తం, ఒక కేంద్ర కార్యాలయమును నెలకొల్పవలెనని, యీ కార్యాలయమునకు అరబ్ ప్రభుత్వములు వలసిన ద్రవ్యసహాయము చేయవలెనని సూచించుచూ, ఒక మెమోరాండమును, అధిష్ఠాన సంఘము అరబ్ లీగుకు పంపినది.

బ్రిటిష్ మంగళ సన్నాహాలు

మధ్య ప్రాచ్యములోని తమ మిలిటరీ స్థావరములనుండి అరబ్ కాందిశీకులకు సందేశములను సన్నాహాలు చేయుటకు బ్రిటిష్ సమ్మతించినదని బ్రిటిషు విదేశాంగ కార్యాలయము కటించినది.

నిజాంలోని ఎల్పింగి సిండ్రీలలో భారతసేన

నిజాం ప్రభుత్వ అసమ్మతి

హైదరాబాద్, ఆగస్టు 11 : ఇండియా సైన్యములు సంస్థానంలోని ఎల్పింగి గ్రామమును, సింద్రి రైల్వేస్టేషనును ఆక్రమించుకొన్నందుకుగాను తీవ్ర అసమ్మతిని తెలియజేయుచు నిజాం ప్రభుత్వం గత రాత్రి ఒక ప్రకటన చేసెను. ఈ ప్రదేశముల నుండి ఇండియా సైన్యములను వెంటనే ఉపసంహరించవలసిందని నిజాం ప్రభుత్వం కోరెను. ఈ ప్రదేశాలలో ఇండియా సైన్యములు ఉండుటవలన, నానాజ్ వద్ద ఇండియా సైన్యములుండుటచే యిదివరకేర్పడిన విషమపరిస్థితి మరింత విషమించగలదు. ఈ దురాక్రమణవలన ప్రాణనష్టముగాని, ఆస్తినష్టముగాని సంభవించేయెడల ఇండియా ప్రభుత్వంనుండి నష్టపరిహారం పొందుహక్కు నిజాం ప్రభుత్వమునకున్నది. అని ఆ ప్రకటనలో తెలియజేయబడెను.

గుల్బర్గా జిల్లా గ్రామంపై దుండగుల దాడి

హైదరాబాద్, ఆగస్టు 11 : బొంబాయి రాష్ట్రంలోని షోలాపూర్ జిల్లా నుండి దాదాపు 400 మంది దుండగులు సరిహద్దులను దాటి గుల్బర్గా జిల్లాలోని మాపేడ్ గ్రామంపై దాడిచేసి ఆ గ్రామంలోని పశువులను తోలుకొని పోయినారని నిజాం ప్రభుత్వము గత రాత్రి ఒక ప్రకటన చేసెను. హరియప్ప గ్రామంలోని హైదరాబాద్ పోలీసులు దుండగులను తరిమి పశువులను స్వాధీనం చేసుకొనగల్గిరి. ఈ సందర్భంలో దుండగులలో 5 గురు మరణించినట్లు తెలియుచున్నది.

నిన్న ఉదయం నిజాం సంస్థాన రైలు నొకదానిని విధ్వంసం చేయుటకు ప్రయత్నం జరిగెనని నిజాం ప్రభుత్వం గతరాత్రి మరొక ప్రకటన చేసెను. ఖాజీపేట, బల్లార్షా సెక్షన్ మీద ఉపాల్ జాముకుంట స్టేషన్ల మధ్య నిన్న ఉదయం ఒక బాంబు పేలెను. తత్ఫలితంగా పట్టాలు నాశనమయ్యెను. ట్రక్కులు కూడ దెబ్బతిన్నవి. వెంటనే ట్రక్కు మరమ్మతు జరిగెను.

నిజాం రేడియో అబద్ధ ప్రచారం

కర్నూలు, ఆగస్టు 10 : రెండురోజుల క్రితము 2 వందల భారతసైనికులు నిజాం ప్రాంతములనందని అలంపూర్ రోడ్డు స్టేషన్ పై దాడి చేసినని గతరాత్రి నిజాం (దక్కన్) రేడియోలో చెప్పిన వార్త సర్వాబద్ధమని ఇక్కడ కనుగొన్నగా తెలిసినది. అసలు జరిగినదిది : 6-వ తేదీ సాయంత్రం 8 మంది రజాకార్లు ఇచ్చటికి సమీపమున నిజాంప్రాంతంలో ఇమిడి ఉన్న మనగ్రామం పంచలింగాల శివార్లలోకివచ్చి అక్కడ మేత మేస్తున్న గొర్రెల మందలో రెండింటిని ఎత్తుకుపోయిరి. అక్కడికి అలంపూర్ రోడ్డు స్టేషన్‌కి 3 ఫర్లాంగులమాత్రం ఉన్నది. ఆ మరుసటిరోజున కలెక్టరుగారు పోలీసు, రెవిన్యూఉన్నతోద్యోగులతోను, సాయుధ పోలీసు దళముతోను ఆ ప్రదేశమునకువెళ్లి అవసరమైన దర్యాప్తుజరిపి, అదనపు పోలీసుబలగము నచ్చటఉంచి తిరిగివచ్చిరి.

మరొక సంఘటన

8-వ తేదీన కొంతమంది రజాకార్లు ఇచ్చటికి 20 మైళ్లదూరమునఉన్న మన అల్లూరుగ్రామంలోనికి, మన ప్రాంతంలో ఇమిడివుండి దానికానుకొనివున్న నిజాం గ్రామమున సుల్తాన్‌పురంనుంచి వచ్చి దారిన పోవువారిపద్ద బలవంతముగ డబ్బులనూలుచేయ మొదలిడిరి. ఆ గ్రామంలోని మన సాయుధపోలీసులు, ఇది తెలిసి, వారిపై కాల్పులు జరుపగా ఒక్కడుమాత్రముపట్టుబడి మిగతావారు అందరు పారిపోయిరి.

నిజాంసేనల చహారా

నేడు మధ్యాహ్నం హైదరాబాదు ఎక్స్‌ప్రెస్‌లో వచ్చినవారిని విచారించగా, నిజాంసేనలు అలంపూర్, గద్వాల మానుపాడు మొదలగు ప్రదేశములలో తిరుగుచున్నవని, ఎన్నటి కేంద్రీకరింపబడలేదని తెలిసినది.

మధ్యరాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక

నాగపూర్, ఆగస్టు 11 : హైదరాబాదు సంస్థానములో బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనకు, ఇండియన్ యూనియన్‌లో సంస్థాన చేరికకు సంస్థానములోపలా, వెలుపలా పోరాటం సాగించుచున్న వివిధ చక్షములకు పూర్తి సహాయము చేయవలసిందని మధ్యరాష్ట్ర ప్రభుత్వమును కోరుతూ రాష్ట్ర పోపలిస్టు పార్టీ కార్యవర్గం తీర్మానించింది. హైదరాబాదు పోరాటమును కొన సాగించుచు, సంస్థానము నందలి ఫాసిస్టు శక్తుల నుచ్ఛర్యల వెనిక్కుచున్న సంస్థాన ప్రజలు అన్ని విధముల వేపిస్పడి స్వాతంత్ర్యోద్యమమును బలపర్చవలసిందిగా కార్యవర్గం మధ్య రాష్ట్ర ప్రజల నాదేశించుచు వేరొక తీర్మానం చేసింది.

ద్రవ్యోల్బణ ప్రమాదం: ప్రభుత్వ సంకల్పం

(1-వ పేజీ తరువాయి)

భార్గవా అన్నట్లు కమిషన్లు కార్యాచరణకు కన్నకాలహరణానికే ఎక్కువగా ఉపకరిస్తవని మన పూర్వానుభవం చెబుతున్నది. కమీషన్ ద్వారా తెలుసుకోవలసిన కొత్త విషయాలుగాని కొత్తసంగతులుగాని - మనం విడిగా సేకరించలేనివి-ఏమీలేవు. అదీగాక ద్రవ్యోల్బణం ఒకసారి ప్రారంభమైంది అంటే, అది అరికట్టడానికి వీలులేకుండా చూస్తూ చూస్తూ ఉండగా పెరిగిపోవచ్చును. కాబట్టి ఇటువంటి విషయాలలో కోరిన వెంటనే చర్య తీసుకొనుటకు ప్రభుత్వము అవకాశం ఉంచుకోవలెను. ప్రభుత్వం ఇటీవలనే బట్టలమీద తిరిగి కంట్రోలు విధించినది. అవసరమని తోచేయెడల ఇతర వస్తువుల ధరలమీదకూడా కంట్రోల్సు తిరిగి పెట్టడానికి ప్రభుత్వం వెనకాడదు.

ప్రస్తుత పరిస్థితులు అందోళనజనకంగానే ఉన్నవి. దినదిన ప్రవర్ధమానమవుతున్న ఈ ద్రవ్యోల్బణ ప్రమాదమునుండి దేశమును రక్షించడానికి వెంటనే ఏదో ఒకటి పూనుకొని చెయ్యాలి. దేశంలో కొన్నిచోట్ల మనం చిన్నయెత్తు యుద్ధంకూడా చేస్తున్నాము. కాని దీని కన్న కూడా నాకు ఆర్థిక సమస్యే యెక్కువ అందోళన కలిగించుచున్నది. యెందుచేత నగా అన్ని సమస్యల అడుగునా ఈ సమస్యే అంతర్నిహితమై వున్నది. ఒక వారంలోగా ప్రభుత్వం ప్రజలయొక్క ఆర్థిక జీవితంతో సంబంధం ఉన్న వివిధవర్గాల ప్రతినిధులను సమావేశపరచి స్థితిగతులను వారితో చర్చించగోరుచున్నది. కాశ్మీర్, పారిశ్రామిక, ఆర్థిక వ్యవహారజ్ఞులూ ఇంకా యితరులూ ఈ సమావేశమునకు ఆహ్వానింపబడుదురు.

ఆచార్యరంగా : రైతులమాట ఏమిటి?

నెహ్రూ : శాసనసభలో రంగాగారు ప్రతినిధిగా ఉన్నంతవరకూ, రైతుల మాట మరచి పోవడం ప్రభుత్వానికి కాదు, ఎవరికైనా మటుకు సాధ్యంఅవుతుందా!" (నవ్వు)

పండిట్ మాలవ్యా మాట్లాడుతూ, సామాన్యప్రజలు నేడు ద్రవ్యోల్బణ భారంతో కుంగిపోతున్నారనీ, మంత్రులు యథాశక్తిగా కృషిచేస్తున్నా, ఫలితంఏమీ కనిపించుటలేదనీ, ఇప్పుడు దేశమునకు కావలసినది ఫలితము లేకాని ప్రయత్నములు కావనీ చెప్పిరి.

డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ గారు ఇట్లు ఉపన్యసించిరి : "కంట్రోల్సు ఎత్తివేసిన తరువాతనైనా ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరించి ఉండవలసిందని కొందరు సభ్యులు విమర్శించిరి ; కాని ఈ విమర్శనాకు నిరాధారంగా కనిపించుచున్నది. కంట్రోల్సుఎత్తివేసేముందు, పరిశ్రమదారులు వ్యాపారస్థులు సరసమైన ధరలకు సరుకు సప్లయిచేస్తామని వాగ్దానంచేసిరి. కాని ఈ వాగ్దానాన్ని భంగించారు ; ఇందులో ప్రభుత్వం మీద వేయదగిన నెపంలేదు; శాసనసభ సమ్మతితోనే ప్రభుత్వం కంట్రోల్సును తొలగించినది. వ్యాపారస్థులు పరిశ్రమదారులు వాగ్దానభంగం చేసి ప్రభుత్వానికి ప్రజలకు ద్రోహం చేశారు. పరిస్థితి అధ్వాన్నమైనదని తెలియగానే, ప్రభుత్వం వస్త్రములమీద కంట్రోలు తిరిగి విధించింది. టారిఫ్‌బోర్డువారి నివేదిక అందిన వారములోగానే ప్రభుత్వం ఈ నిర్ణయమునకు వచ్చింది."

ఉక్కుసిమెంటు ఉత్పత్తి, ఇటీవల బాగా క్షీణించి పోయిందని చెప్పి, ఉత్పత్తిని అభివృద్ధి చేయుటకు ప్రభుత్వము తీసుకొన్న చర్యలను ముఖర్జీ గారు వివరించిరి.

ఆచార్య ఎన్. జి. రంగాగారు ఉపన్యసించుచూ ముఖర్జీగారి మాటలన్నీ కుక్కప్రియములుగా కన్పించుచున్నవని అన్నారు.

ప్రభుత్వం ఎన్ని కట్టుదిట్టాలు చేసినా పరిశ్రమదారులకూ వ్యాపారస్థులకూ ఏదో సందు దొరుకుతూనే ఉంటుంది. ఈ విధంగా తప్పించుకొన జూచే వారినందరినీ పట్టుకొని దండించుటకు మంచి నిఘా పెట్టవలెను. అసలు, క్రియపై వచ్చేసరికీ, ప్రభుత్వం కాళ్లు చేతులూ చల్లబడునని ఆశించుచున్నాను. వస్త్ర విధానంలో రాష్ట్ర ప్రభుత్వములకు కూడా కొంత క్రియాస్వాతంత్ర్యం ఇచ్చినందుకు నేను సంతోషించుచున్నాను. బట్టల విక్రయం సహకార సంస్థలద్వారా జరగవలెనని ప్రభుత్వమునకు సూచన చేయగోరుచున్నాను.

ఆహార ధాన్యములమీద కంట్రోలు సడలించినందువల్ల రైతులు కొంత బాగుపడిరనీ, ఇందువల్ల బలాత్కారంతో నిమిత్తం లేకుండానే ధాన్యం సేకరించుటకు వీలుపడుచున్నదనీ, రంగాగారు చెప్పిరి. కిరసనాయిలు, పంచదార, వెంచలైన ఇతర జీవితావసర వస్తువులు కూడా సరసమైన ధరలకు దొరుకునట్లు చూడవలెనని రంగాగారు సూచించిరి. ఆనంతశయనం అయ్యంగారు మాట్లాడుతూ, ఆర్థిక వ్యవహారములను చూచుటకు ఒక మంత్రిని ప్రత్యేకంగా నియమించవలెనన్న ప్రతిపాదన ప్రశంసనీయంగా ఉన్నదనీ, ప్రధాన మంత్రి నెహ్రూ ఒక ఏడాదిపాటు తన మిగతా శాఖలన్నీ అవతల పెట్టి ఈ శాఖను తానే చేపట్టాలనీ సూచించిరి. ఈ కొత్తశాఖకు మంత్రుల మీద మంత్రిగా వ్యవహరించగల వ్యక్తి అధిపతిగా ఉండవలెననీ అద్భుతమైన కార్యదీక్ష, అనంతమైన శక్తి ఉన్నవారే ఈ పదవికి అర్హులనీ, చెప్పిరి. బ్రిటన్ సమస్యలను పరిష్కరించడానికి సర్ స్టాఫర్డ్ క్రిప్సు ఎంత నిర్విరామ కృషి చేస్తున్నాడో, అంత నిరంతరమైన కార్యదీక్షతో కృషి చేయగల మంత్రులు కావాలని అయ్యంగారు అన్నారు.

"పారిశ్రామికులను బుజ్జగించి బులుపులు పెట్టి వశీకరించుకొనడానికి, శ్యామప్రసాదముఖర్జీ గారికి చాలా వ్యవధి ఇచ్చాము. ఆయన వారిని ముద్దులు పెట్టుకొని చక్కిలిగింతలు పెట్టి కౌగిలించుకొని వారి ప్రేమ సంపాదించుటానికి హాస్యాస్పదమైన లంటాళ్లు పడ్డాడు. కాని ముఖర్జీగారి ఈ ప్రేమసాధనా ప్రయాస అంతా నిష్ప్రయోజనమైపోయినది. ద్రవ్యోల్బణం నానాటికీ పెచ్చుపెరిగిపోతున్నది; రిజర్వు బ్యాంకు యెప్పటివలెనే అసంఖ్యాకంగా నోట్లు ముద్రించి డబ్బుకు విలువలేకుండా చేస్తున్నది. సేవింగ్సు సర్టిఫికెట్లవల్ల ప్రయోజనం లేకపోతున్నది; చౌక ద్రవ్య విధానం విఫలమైతే, దానికి ఇప్పటికైనా ప్రభుత్వం స్వస్తి చెప్పరాదా? శాసనసభలో ఇటువంటి ఉపన్యాసములు చేయుటతో పనికాదు; దీనివల్ల ఎవరికీ ఏవిధమైన సంతృప్తిలేదు. ప్రభుత్వంలోఉన్న ఈ పెద్ద మనుష్యులందరూ ఇంకా కొంచెం బళ్లువంచి పనిచేసి, ఇటువంటిచర్చల అవసరంలేకుండా చేయాలనీ, దేశమును ఐశ్వర్య సౌభాగ్యాలతో తులతూగునట్లుగా అభ్యుదయప్రధాన ప్రవర్తింపజేయవలెననీ, హృదయపూర్వకంగా విజ్ఞప్తిచేయుచున్నాను. ఇది చేయుటకు వారికి శక్తిచాలనిచో, ఇకనైనా అధికారపీఠములనుండి దిగి వైటికి నడలిపోవలసిందని, వారికి వినతిచేయుచున్నాను."

తీర్మానంమీద చర్చ పూర్తికాకుండానే సభ లేవటికి వాయిదాపడింది.

ఫ్రెంచి ఇండియా భూభాగాలు

జనవాక్య నిర్ధారణకు సన్నాహాలు

పార్లమెంటులో ప్రశ్నలకు నెహ్రూ సమాధానం

న్యూఢిల్లీ, ఆగస్టు 12 : 1948 జూన్ 8 వ తేదీన ఫ్రెంచి ప్రభుత్వం వెలువర్చిన ప్రకటన ప్రకారం, ఫ్రెంచి ఇండియా భూభాగములలో ప్రజలు తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకొందురు.

ఫ్రెంచి ఇండియా భూభాగములలో, ముందు పురపాలక సంఘములకు కొత్తగా యెన్నికలు జరుపుటకు యేర్పాట్లు పూర్తి అగుచున్నవి. ఈ యెన్నికల అనంతరం జనవాక్య నిర్ధారణ జరుగును." అని భారత ప్రధాని పండిట్ నెహ్రూ నేడు పార్లమెంటులో కిశోర్‌మోహన్ త్రిపాది అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకముగా సమాధాన మొసగెను.

"పోర్చుగీసు ప్రభుత్వముతో యింతవరకు ముఖాముఖి సంప్రదింపులు జరుగలేదు. దీనికి కారణం పోర్చుగల్ భారత ప్రభుత్వములు యిప్పటిదాకా పరస్పరం రాయబారులను నియమించుకొనకపోతే లండనులోని భారత హైకమీషనర్, అక్కడి పోర్చుగీసు రాయబారిని కలుసుకొని, రాయబారుల నియామకం ద్వారా ఉభయ దేశములు రాజ్యాంగ సంబంధములు యేర్పాటు చేసుకొనవలసిన విషయమై చర్చించెను" అని నెహ్రూ వెల్లడించెను.

ఆర్. కె. సిధ్వా ప్రశ్నకు సమాధానముగా పండిట్ నెహ్రూ యిట్లుతెలిపెను.

"భారతదేశంలోని పోర్చుగీసు భూభాగంనుండి హైదరాబాద్‌కు ఆయుధములు మందు గుండు సామగ్రి రహస్యముగా దొంగిలింప బడుచున్నవని, ప్రభుత్వమునకు తరచువార్తలు వచ్చుచున్నవి. భూమార్గముగుండా, ఆయుధములు మందుగుండు సామగ్రి సంస్థానములోనికి తస్కరింపబడకుండా అరికట్టుటకు ప్రభుత్వం తగిన కట్టుదిట్టము చేసినది. ఇట్లు ఆయుధములు, మందుగుండు సామగ్రి దొంగిలింపబడుచున్న కేసులు అనేకం దొరకినవి. పోర్చుగీసు ప్రాంతములైన గోవాడయూన్ డామిన్‌లనుండా, ఆయుధముల తస్కరణ కార్యకలాపం జరుగుచున్నట్లు ప్రభుత్వ దర్యాప్తువల్ల తేలలేదు. తమకు తెలిసినంతవరకు, ఆయుధములు మందుగుండు సామగ్రి, హైదరాబాద్‌కు రహస్యముగా తమ ప్రాంతమునుండి చేరవేయబడుట లేదని పోర్చుగీసుప్రభుత్వం స్పష్టముగా ప్రకటించినది. అయినప్పటికి, యీ ఆయుధముల దొంగరవాణా అరికట్టుటకు, రాజ్యాంగ తంత్రరీత్యా అవసరమైన చర్యను ప్రభుత్వం తీసుకొన్నది.

వలెనన్న ప్రతిపాదన ప్రశంసనీయంగా ఉన్నదనీ, ప్రధాన మంత్రి నెహ్రూ ఒక ఏడాదిపాటు తన మిగతా శాఖలన్నీ అవతల పెట్టి ఈ శాఖను తానే చేపట్టాలనీ సూచించిరి. ఈ కొత్తశాఖకు మంత్రుల మీద మంత్రిగా వ్యవహరించగల వ్యక్తి అధిపతిగా ఉండవలెననీ అద్భుతమైన కార్యదీక్ష, అనంతమైన శక్తి ఉన్నవారే ఈ పదవికి అర్హులనీ, చెప్పిరి. బ్రిటన్ సమస్యలను పరిష్కరించడానికి సర్ స్టాఫర్డ్ క్రిప్సు ఎంత నిర్విరామ కృషి చేస్తున్నాడో, అంత నిరంతరమైన కార్యదీక్షతో కృషి చేయగల మంత్రులు కావాలని అయ్యంగారు అన్నారు.

"పారిశ్రామికులను బుజ్జగించి బులుపులు పెట్టి వశీకరించుకొనడానికి, శ్యామప్రసాదముఖర్జీ గారికి చాలా వ్యవధి ఇచ్చాము. ఆయన వారిని ముద్దులు పెట్టుకొని చక్కిలిగింతలు పెట్టి కౌగిలించుకొని వారి ప్రేమ సంపాదించుటానికి హాస్యాస్పదమైన లంటాళ్లు పడ్డాడు. కాని ముఖర్జీగారి ఈ ప్రేమసాధనా ప్రయాస అంతా నిష్ప్రయోజనమైపోయినది. ద్రవ్యోల్బణం నానాటికీ పెచ్చుపెరిగిపోతున్నది; రిజర్వు బ్యాంకు యెప్పటివలెనే అసంఖ్యాకంగా నోట్లు ముద్రించి డబ్బుకు విలువలేకుండా చేస్తున్నది. సేవింగ్సు సర్టిఫికెట్లవల్ల ప్రయోజనం లేకపోతున్నది; చౌక ద్రవ్య విధానం విఫలమైతే, దానికి ఇప్పటికైనా ప్రభుత్వం స్వస్తి చెప్పరాదా? శాసనసభలో ఇటువంటి ఉపన్యాసములు చేయుటతో పనికాదు; దీనివల్ల ఎవరికీ ఏవిధమైన సంతృప్తిలేదు. ప్రభుత్వంలోఉన్న ఈ పెద్ద మనుష్యులందరూ ఇంకా కొంచెం బళ్లువంచి పనిచేసి, ఇటువంటిచర్చల అవసరంలేకుండా చేయాలనీ, దేశమును ఐశ్వర్య సౌభాగ్యాలతో తులతూగునట్లుగా అభ్యుదయప్రధాన ప్రవర్తింపజేయవలెననీ, హృదయపూర్వకంగా విజ్ఞప్తిచేయుచున్నాను. ఇది చేయుటకు వారికి శక్తిచాలనిచో, ఇకనైనా అధికార పీఠములనుండి దిగి వైటికి నడలిపోవలసిందని, వారికి వినతిచేయుచున్నాను."

తీర్మానంమీద చర్చ పూర్తికాకుండానే సభ లేవటికి వాయిదాపడింది.

సిలోన్ భారతీయుల పౌరస్వత్వం

సింహళంలో నివసించుచున్న భారతీ

మరణశిక్షలు

రద్దుపరిచే తలపులేదని మంత్రి మాధవమీనన్ ప్రకటన

శాసనసభలో ప్రశ్నోత్తరాలు

చెన్నపట్నం, ఆగస్టు 11: మదరాసు శాసనసభలో నేడుదయం ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి మాధవమీనన్‌గారు మరణదండన విధానమును రద్దుపరచు తలపు ప్రభుత్వానికి లేదని ప్రకటించిరి.

శ్రీ నాగప్పగారి ప్రశ్నకు సమాధానమిచ్చుచూ మంత్రిగారి క్రింది వివరములు తెలిపిరి. 1946 లో 165 మందికి, 1947 లో 193 మందికి మరణదండన విధింపబడినది. 1946 లో 65 మందికి, 1947 లో 37 మందికి విధింపబడిన మరణదండన తొలగించబడింది.

ప్రస్తుతం మరణదండనను రద్దుపరచు తలపులేదని నాగప్ప ప్రశ్నకు మంత్రిగారు సమాధానమిచ్చిరి.

శ్రీ భాష్యం: జీవితంలో అనేక సంవత్సరాలు జైదులోపడి ప్రముఖ్యట మరణదండనకంటె కఠినం కాదా?— అది వ్యక్తుల అభిప్రాయాలను బట్టి ఉంటుంది.

సలాం: ఇంతవరకు ఎన్ని కేసులో ప్రభుత్వం జోక్యం చేసుకొని ఎందరిపై మరణదండన తొలగించారు?—జోక్యం అనే ప్రసక్తిలేదు. మరణదండన విధించకుండా ప్రభుత్వం క్షమించు అవకాశం న్యాయశాసనంలో ఇవ్వబడింది.

తరువాత మజీద్, ఇబ్రహీంగార్లు ప్రశ్నలకు జవాబులిచ్చుచూ మరణదండన తొలగించరాదని ప్రభుత్వం అభిప్రాయపడుట లేదనియు, ప్రస్తుతం అట్టి ఆలోచన లేదనియూ, మరణదండన గురించి ఎట్టి వైఖరి అవలంబింపవలెనో ప్రభుత్వం ఇంతవరకూ నిర్ణయం చేసుకోలేదనియూ తెలిపిరి.

రజాఖాన్‌గారి ప్రశ్నకు సమాధానమిస్తూ మరణదండన తొలగించినచో దేశంలో నేరస్థులు పెచ్చుమీరగలదని ఒక పక్షం వాదించేమాట నిజమేనని చెప్పిరి.

శ్రీ భాష్యం: పుదుకోట, మైసూరు సంస్థానాలలో మరణదండన తొలగించినారనీ, అందువల్ల అక్కడ నేరస్థులు పెచ్చుమీరి పోలేదనీ ప్రభుత్వానికి తెలుసునా?—మీ వల్ల తెలుసుకుంటున్నాము.

శ్రీ నివర్తి: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో మరణదండనకు లోనైన వారిని క్షమించి వారిపై ఆదండన తొలగించగలరా?—గతసంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో అట్లు చేసినాము. కాని ప్రతిసంవత్సరం అట్లుచేయవీలుగాదు.

శ్రీ కె. వరదాచారి: మెడను ఉరితగిలించి మరణశిక్ష విధించు కఠినపద్ధతికంటె మరణశిక్షను విధించుటను పేరే మంచి మార్గం అవలంబించరాదా?—ప్రస్తుత పరిస్థితుల్లో ప్రస్తుత విధానమే సులభమైనదీ, పైలైసంతి తక్కువబాధ నిచ్చునదీ నని కొందరి అభిప్రాయం.

కంభంరోడ్డు మరమ్మతు

శ్రీ నాగప్పగారి ప్రశ్నకు మంత్రిభక్తవత్సలంగారు సమాధానమిస్తూ కంభం పట్టణంలోని (కర్నూలుజిల్లా) రోడ్డును మార్చలేనివిగాని, రుమ్మ లేకుండా మరమ్మతు చేయవలెనని కాని కంభం పంచాయితీ ప్రభుత్వాన్ని కోరలేదనీ, శాసనసభ్యులైన శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్యగారి దృష్టించిమాత్రం ఒక విన్నపం అందినదనీ చెప్పిరి. దీన్నిగురించి ప్రభుత్వం విచారించి రు 60000 ఖర్చుతో మరమ్మతు చేయవలెనని ఇంజనీరు సూచించగా, ఆ ఖర్చు 1949-50 బడ్జెట్‌లో చేయుటకు నిర్ణయించినట్లు తెలిపిరి. ఆప్రాంతంలో రోడ్డుదుమ్ముల్లు క్షయవ్యాపిస్తున్న సంగతితమకు తెలియదనిరి. 1949 50 కి ముందు ఈ విషయమై ఏచర్య తీసుకొనుటకు వీలు పడదని చెప్పిరి. ఈ కాస్తపనికి ఇంత దీర్ఘాలోచన, అనవసర జాప్యం, ఎందుకని శ్రీ వెంకటసుబ్బయ్యగారు ప్రశ్నించగా, ఇంతకుమించి త్వరలో చేయజాలమని మంత్రిగారు చెప్పిరి.

రాజకీయ ఖైదీలు

రజాఖాన్‌గారిప్రశ్నకు మంత్రిగోపాలరుడ్డిగారు సమాధానమిస్తూ ఈక్రింది వివరాలు తెలిపిరి. 1948 ఫిబ్రవరి 1 వ తేదీ తరువాత ఇంతవరకూ అరెస్టుయినవారు రాష్ట్రీయ స్వయంసేవకసంఘ సభ్యులు 374 మంది ముస్లిం నేషనల్‌గార్డ్స్ 51, కమ్యూనిస్టులు 56. విడుదలైనవారు రాష్ట్రీయ స్వయంసేవకసంఘ సభ్యులు 335 ముస్లిం నేషనల్‌గార్డ్స్ 28. కమ్యూనిస్టు లెవ్వరూ విడుదలకాలేదు. మోబియస్ కార్పస్ పిటిషన్ దాఖలుచేయగా విడుదల చేయవలెనని హైకోర్టు ఉత్తరువు చేసినవారి సంఖ్య. రాష్ట్రీయ స్వయంసేవకసంఘ సభ్యులు 8, ముస్లిం నేషనల్‌గార్డ్స్ 12 కమ్యూనిస్టులు 13.

హైకోర్టు ఉత్తరువుపై విడుదలచేసి తిరిగి అరెస్టయినవారిలో రాష్ట్రీయ స్వయంసేవకసంఘ సభ్యులులేరు. ముస్లిం నేషనల్‌గార్డ్స్ 9 మంది.

1948 ఫిబ్ర 8 1 తేరువాత యిప్పటివరకూ రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులు 65 మంది హైకోర్టులో హెబియస్. కార్పస్ పిటిషన్ దాఖలు చేయగా విడుదలైనవారు 8 మంది, నిరాకరింపబడిన వారి సంఖ్య 57 మంది, ముస్లిం నేషనల్‌గార్డ్స్ 25 మంది పిటిషన్ దాఖలు చేయగా విడుదలకు ఉత్తరువు పొందిన వారు 12 మంది. నిరాకరింపబడిన వారు ఆరుగురు. ఏడుగురి కేసులు ఇంకా నిర్ణయంకాలేదు. కమ్యూనిస్టులు 75 మంది హెచి యస్. కార్పస్ పిటిషన్ దాఖలు చేయగా 12 మంది విడుదలకు ఉత్తరువులైనవి. తొమ్మిదిమంది నిరాకరింపబడినారు. 53 మంది దరఖాస్తులపై ఇంకా నిర్ణయంకాలేదు.

ఈ ప్రశ్నలకుపై ప్రశ్నలు రేపు వేయవచ్చునని స్పీకర్ చెప్పినారు.

భూమిశాసనం

ఆర్. వి. స్వామినాథన్‌గారు మధురజిల్లా పోలవందనం మిరాసిదార్ల రైతుల తగవునుగూర్చి అడిగిన ప్రశ్నకు సమాధానంగా రెవెన్యూమంత్రి ప్రస్తుతం ఇప్పుడు అచ్చట శాంతి నెలకొని వున్నదని చెప్పిరి. ఒక ఉపప్రశ్నకుసమాధానముగా రైత్వారీ ప్రాంతముల భూమి అమరిక విధానమును గూర్చి రాఘవేంద్రరావుగారి నివేదిక తర్వాత ప్రచురించబడగలదనియు, వ్యవసాయ సంస్కరణల ఉపసంఘ నివేదికకానున్నదనియు, జమీందారీబిల్లు అవడంతోనే భూమి శాసనం తయారుగాగలదని చెప్పిరి. వ్యవసాయ కూలీలకు సంబంధించి భారత ప్రభుత్వం బిల్లు తేనున్నదనిరి.

రామ్నాడుబిల్లులో కలరా

శ్రీ ఆర్. వి. స్వామినాథన్‌కు సమాధానంగా రామ్నాడు జిల్లా ఆళ్ళూరు తాలూకాలలో తాలూకాకు నెయ్యిమందికిపైగానూ, మాడు తాలూకాలలో తాలూకాకు సగటున ఆర్డ సాహస్రానికి తక్కువగాకుండా తగిలెనని యు, 100 కి 60 మంది చనిపోయిరని యు, ఆరోగ్యమంత్రి సమాధానమిచ్చిరి. 4 లక్షలుపైగా టీకాలు వేయబడిరని, ప్రభుత్వం ఊరుకొనలేదనియు ఉపప్రశ్నకు సమాధానమిచ్చిరి. ఆహార అన్వేషణలో జనము గ్రామగ్రామమునకు పోవుచుండగా కలరా వ్యాపించుచున్నదనిరి. వేలకువేలు చనిపోతూంటే తగు చర్యతీసుకొనవద్దా అని రామస్వామి మొదల్యారు అడుగగా తీసుకొనబడెనని మంత్రిగారు చెప్పిరి. తగినంతమంది వైద్యుల సహాయమును ఎందుకు తీసుకొనలేదని డా॥ సుబ్రహ్మణ్యంగారు అడుగగా అది ఆలోచించబడునని మంత్రిగారు చెప్పిరి. గుంటూరులో కలరా వచ్చినప్పుడు డా॥ రాజన్‌గారు జిల్లా వైద్యుల సహాయము తీసికొని కలరాను నివారించిరనియు, ఆరోగ్యమంత్రి అట్లు చెయ్యరాదా అనగా గౌరవ సభ్యుని సూచన ఆలోచింతుమనిరి. ఇది మేలో అంకెలుమాత్రమే అనియు, తర్వాత లెఖ్ఖలు వేరే ప్రశ్న వేస్తే చెప్పెదమనిరి. కాంగ్రెసువాదులను వ్యాధిని ఎదుర్కొనుటకు పంపరాదా అని నటేశన్‌గారడుగగా సమాధానము చెప్పలేదు. ఇట్టి ఈతిబాధలు, వర్షములు కురవకపోవుటం ప్రబల పాపాలవల్ల వచ్చినవని ప్రధాని అన్నది, పబ్లిక్‌వర్క్స్‌మంత్రి భాయపరచినది మంత్రిగారికి తెలియునా అని సలాంగారు అడుగగా ప్రధాని అటుల చెప్పనని తాము నమ్మనని.

ఉదకమండలం సమావేశం

వెన్నెలకంటి రాఘవయ్యగారికి సమాధానముగా మద్యనిషేధమంత్రి సమాధానమిచ్చుచూ భారతదేశమునకు ఇతర దేశములనుండి వచ్చినవారికి మద్యము ఇవ్వబడెననియు, రూ 14,433-14-0 విలువగల మద్యము ఇచ్చినందుకు ఆడబ్బు భారతప్రభుత్వము మద్రాసు ప్రభుత్వమునకు ఇవ్వగలదనిరి. రాఘవయ్యగారికి సమాధానముగా భాగ్యవంతుల కిట్లు మినహాయించిన ప్రభుత్వ ప్రతిష్ఠ నాశనముకాదా అనగా మినహాయింపు లసెదిలేదని బయటవారికి మాత్రమే ఇచ్చితిమనిరి. అక్కడ ఒక మద్యవిక్రయశాల తెరచి, అందరికీ త్రాగుటకు ఏర్పాటు జగ్గెనేమో తెలియదని మంత్రిగారు మరొక ఉపప్రశ్నకు సమాధానము తెలిపిరి. సమావేశమునకు పూర్వమే కొందరిని మినహాయించిరా అనగా వేరేప్రశ్న వెయ్యమనిరి. ప్రధాని హాజరైన ఉత్సవములలో మద్యం ఇవ్వలేదని మునుస్వామిపిళ్లెగారు చెప్పిరి. బయటివారేగాక భారతీయయూనియన్ వారుగూడా త్రాగలేదా అనగా తమకు తెలియదనిరి. ఆంగ్లాతీయ మర్యాద పాటించుట ధర్మముగాదా అని డా॥ సుబ్బరాయన్‌గారు సూచించిరి. బ్రహ్మానంద రెడ్డిగారు బయటివారిని మర్యాదయెయ్యనిచో కొంగానక్కా కళ్ళ సామెత అవుతుందిగదా అని సూచించిరి.

నెల్లూరులో బస్సులు

నెల్లూరులోనూ, నెల్లూరు కొవ్వూరులకు బస్సుల నడుపుటకు పర్మిట్లు ఇవ్వబడినవి: ప్రజాభిప్రాయమును అడిగితిమని, జట్కా, రిక్షాసంఘముల సంప్రదించలేదని ఆర్థికమంత్రి రఫీఉద్దీన్‌గారు సమాధానమిచ్చిరి.

క్షయవ్యాధి నిరోధంలో బి. సి. జి సూదిమందు ప్రాధాన్యం

మదనపల్లి ప్రదర్శన కేంద్రప్రారంభోత్సవం: భారతప్రభుత్వ శ్రద్ధపై అమృతకౌర్ వివరణ

మదనపల్లి, ఆగస్టు 11: నేడు యిక్కడ ఇండియా ప్రభుత్వ ఆరోగ్యశాఖ మంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృత్ కౌరుగారు బి. సి. జి. వాక్సినేషన్ ప్రథమ ప్రదర్శన ప్రారంభోత్సవము జరిపిరి.

శ్రీమతి రాజకుమారి అమృత్ కౌర్ గారు గతరాత్రి చెన్నపట్నం నుండి డా॥ కె. సి. కె. ఇ. రాజాగారితో యిక్కడకు వచ్చిరి. నేటి ఉదయం అమృతకౌరుగారు శానిటోరియంనకువెళ్లి శస్త్రవైద్య, ఎక్సరేశాఖలను పరిశీలించిరి. తర్వాత ఆమె బెంగాలు రాష్ట్రి క్షయ నివారణ సంఘంవారు నిర్మించి బహూకరించిన బెంగాల్ సెమిజనరల్ వార్డు ప్రారంభోత్సవం జరిపెను.

బి. సి. జి. వాక్సినేషన్ ప్రదర్శనను ప్రారంభించుచు శ్రీమతి రాజకుమారి అమృతకౌర్‌గారు యిట్లు ఉపన్యసించిరి.

ఈ రోజున మనం ఒక భయంకర వ్యాధినిరోధమునకు గాను ఒక కొత్త మార్గమును అవలంబించుచున్నాము. క్షయరోగము అనేకమందిప్రాణములను బలికొనుటయే కాకుండా దీర్ఘకాల అశక్తతను, బాధను, ఆర్థిక నష్టమును కలుగజేయుచున్నది. దేశంలో ప్రస్తుతం క్షయరోగులు కనీసం 20 లక్షల మందైనా ఉన్నారు. ప్రతి సంవత్సరం 5 లక్షల మందైనా యీ వ్యాధివలన మరణించుచున్నారు. ఇవి ప్రభుత్వ లెక్కలనుసరించి. వీరు కాకుండా ఇంకా ఎంతమంది మరణించుచున్నారో లెక్కలేదు. ఎందుచేతనంటే యీ వ్యాధి అతి త్వరితగతిని వ్యాపించునున్నది. కాబట్టి యీ భయంకర శత్రువుతో మన కదుపాటులోనున్న ఆయుధములన్నిటినీ ఉపయోగించి యుద్ధం చేయవలెను.

క్షయరోగమును నిరోధించుటకుగాను ఇండియా ప్రభుత్వ ఆరోగ్యశాఖ సలహా దారులచే అనేక ప్రణాళికలు తయారు చేయబడెను. అందులో ఒకటి బి. సి. జి. వాక్సినేషన్ సూది మందుతో నిరోధించుట. ఈ ప్రణాళికమీద వారు చేసిన సిఫార్సులు అన్నివిధములా పరిశీలింపబడి కేంద్ర ప్రభుత్వముచే ఆమోదించబడినవి. అంతేకాక ప్రభుత్వమువారు యీ ప్రణాళికను అనుసరించుటకుగాను ఒక లక్ష రూపాయలను బడ్జెటులో ప్రత్యేకించినారు. ప్రపంచ ఆరోగ్య సంఘంవారు సకాలంలో బి. సి. జి. ప్రదర్శన ప్రతినుల సంఘ మొకదానిని ఇండియాకు పంపి యీ ప్రదర్శన జరుపుటకు తోడ్పడినందు కెంతయు నభినందనీయులు. ఈ సంఘంలోని డా॥ గెల్లినర్, డా॥ లిండ్‌గార్డు నెలరోజుల కిందట ఇండియాకు వచ్చి ఇండియా ప్రభుత్వంవారు కోపెన్‌హాగన్‌లో రు. 30000 లతో కొన్న పరికరములతో ప్రాథమిక కార్య కలాపములను ప్రారంభించిరి. చెన్నపట్నం కిండీలోని కింగు ఇన్‌స్టిట్యూట్‌లో డా॥లిండ్ ఒక సరికొత్త బి. సి. జి. లాబొరేటరిని ఏర్పాటుచేసెను. ఈ లోగా సంఘనాయకుడు డా॥ గెల్లినర్ నేటి ప్రదర్శనకు కావలసిన ఏర్పాట్లన్నీ యిక్కడ చేయుచుండెను. డా॥ గెల్లినర్, డా॥ లెంజి మెన్‌గార్లు దేశం మంతటను పర్యటించి చెన్నపట్నం, బొంబాయి, కలకత్తా, బరోడాలలో బి. సి. జి. వాక్సినేషన్ కార్యక్రమము జరుపుటకు ఆయారాష్ట్ర సంస్థాన ప్రభుత్వములతో సంప్రదించిరి. ఈ ప్రదేశములలో యిందుకుగాను స్థానిక సంఘము లేర్పాటు చేయబడినవి. ఈ సంఘంవారు తాము ప్రారంభించిన కార్యక్రమమును కొనసాగించుటకుగాను ఇండియాలో 4 మాసములు పనిచేయవలసి యున్నది. ఇండియా ప్రభుత్వము ఒక క్రిమిశాస్త్రవేత్తను, ఒక సాంకేతిక నిపుణుని కోపెన్‌హాగన్‌లో నూదిమందు తయారుచేయుటలో ప్రత్యేక శిక్షణ పొందుటకుగాను పంపెను. మనవారికి శిక్షణవిషయంలో తగిన సదుపాయములు చేకూర్చుచున్న డెన్మార్కు ప్రభుత్వమువారెంతయు అభినందనీయులు. వీరు త్వరలోనే మన దేశమునకు తిరిగి వచ్చుచున్నారు. మదనపల్లి శానిటోరియంవారు యీ ప్రాంతంలో బి. సి. జి. వాక్సినేషన్ కార్యక్రమము నిర్వహించుటకుగాను ప్రభుత్వమువారు రు 15000 లను విరాళ మొసంగిరి. ఈ వాక్సినేషన్ కార్యక్రమమును యితరచోట్లకు వ్యాపింపచేయుటకుగాను ఇండియా ప్రభుత్వం యీ వ్యాధి విషయంలో పనిచేయు వారితో ఒక సంఘమును యేర్పాటుచేసి పంపెను.

సాధ్యమైనంతవరకు ఆరోగ్యమున్నవారందరు యీ క్షయరోగనిరోధక సూదిమందువలన లాభం పొందునట్లు చేయవలెనని ప్రభుత్వ ఉద్దేశ్యమైనప్పటికీ, యీ వాక్సినేషన్ కార్యక్రమమును వ్యాప్తి చేయుటలో తొందరపాటులో కలుగు ప్రమాదములకు గురికాకుండా తగుజాగ్రత్త వహించవలసియున్నది. అందువలన ప్రస్తుతమునకు చెన్నపట్నం, బొంబాయి, బరోడా, మైసూరు, ఢిల్లీ, కలకత్తా మొదలగు కొన్ని ప్రదేశములలో మాత్రమే యీ కార్యక్రమము కొనసాగించుటకు నిర్ణయింపబడినది. పరిస్థితులు అనుకూలించినచో వేసవంతటను యీ కార్యక్రమము కొనసాగించవలెనని కేంద్రప్రభుత్వ ఉద్దేశ్యం. ఎందుచేతనంటే క్షయరోగమును నిరోధించుటకుగాను తీసుకొనబడుచున్న యితర మార్గములతో చేర్చుటకు బి. సి. జి. వాక్సినేషన్ ఉత్తమమైన అనుసంధాయకమని నిరూపింపబడవలసి యున్నది. క్షయరోగమును నిరోధించుటకుగాను బి. సి. జి. వాక్సినేషన్ ఒక్కటే తగినదను అభిప్రాయమును కలుగజేయవలెనని నా ఉద్దేశ్యంకాదు. అందుచేతనే 'అనుసంధాయకము' అను మాటను ఉపయోగించినాను. వ్యాధిని మనం బహుముఖంగా ప్రతిఘటించవలసి యున్నది. సరియగు ఆహారం, ఇల్లు, మురుగునీటి వసతులు, మంచినీటి సౌకర్యములు, పాల సరఫరా, ఆస్పత్రులు, శానిటోరియంలు, లేకుండా, క్షయవ్యాధి పీడితులకు ప్రత్యేక కాలనీలు లేకుండా యీ వ్యాధిని ఎట్లు అధిగమించగలం? పాలన్నిటికంటే ముందు దేశంలో ఆరోగ్యమును గురించి ఉన్న అజ్ఞానమును పారద్రోలవలసియున్నది" అని శ్రీమతి రాజకుమారి అమృత్ కౌర్‌గారు చెప్పిరి. ఉపన్యాసమును ముగించుచు వారిట్లు చెప్పిరి.

ఈ కార్యక్రమం జయప్రదంగా కొనసాగవలెనని ప్రజాసహకారం, రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వముల సహకారం అవశ్యకం. ఈ కార్యక్రమం బలమైన పునాదులపై కొనసాగింపబడుటకు బి. సి. జి. సూదిమందును తయారుచేయు బాధ్యతను, దేశంలోని వివిధ ప్రాంతాలకు సరఫరాచేయు బాధ్యతను ఇండియాప్రభుత్వం వహించవలసియున్నది. ఈ సూదిమందును రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వముల సహకారంతో వ్యాధి నిరోధమునకు ఉపయోగించవలసియున్నది. రాబోవు సంవత్సరాలలో ఏర్పాటుచేయబడుచున్న ప్రదర్శన కేంద్రముల కగు ఖర్చులో కొంత భాగమును భరించవలసియున్నది. క్షయవ్యాధి నిరోధమునకుగాను మనమొక ముఖ్యమైన కార్యక్రమమును కొనసాగింపగల్గుచున్నాము. దీనివలన దేశంలోని ప్రజలందరకు మంచి జరుగగలదని ఆశించుచున్నాను.

మదనపల్లి ఆరోగ్యసంఘ అధ్యక్షులు శ్రీ టి. ఎన్. వెంకటసుబ్బయ్యరెడ్డిగారు మంత్రిణిగారికి స్వాగతమిచ్చిరి.

విద్యార్థులకు హితవు

మదనపల్లి పిసెంటు థియేటరు సాక్షి కలా కాలేజీ విద్యార్థుల సభలో ఇండియా ప్రభుత్వ ఆరోగ్యశాఖా మంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ గారు ప్రసంగించుచు విద్యార్థులందరు మత తత్వమును, సంకుచిత రాష్ట్ర తత్వమును విసర్జించవలసిందని విజ్ఞప్తి చేసెను. దేశంలో విద్యావ్యాప్తికి, దేశ స్వాతంత్ర్య సమరానికి డా॥ అనీబీసెంట్ చేసిన సేవను ప్రశంసించుచు జోహారు అర్పించెను. విద్యార్థులందరు తమను తాము సర్వాత్మనా భారతీయులమని భావించుకొనవలెననీ, జీవితంలో 'సేవ' ప్రధాన కర్తవ్యంగా గుర్తించవలసిందనీ ఆమె ఉద్బోధించెను. కాలేజీ ప్రిన్సిపాల్ బి. ఆర్. కుమారగారు మంత్రిణికి ఘనస్వాగతము చెప్పెను.

తర్వాత శ్రీమతి అమృత్ కౌరుగారు మదనపల్లి కాంగ్రెస్ వర్కర్ల సమావేశం ప్రారంభించిరి. కాంగ్రెస్ వర్కర్ల పక్షమున, దేశీయ వైద్య సంఘం పక్షమున ఆమెకు స్వాగత పత్రములు సమర్పించబడెను. దేశీయ వైద్య సంఘంవారి స్వాగత పత్రమునకు సమాధాన మిచ్చుచు మందులలోని వివిధ రకములను పరిశీలించుటకుగాను ఒక సంఘం ఏర్పాటు చేయుచున్నదని చెప్పిరి. శ్రీ ఎస్. రాధాకృష్ణయ్యగారి వందన సమర్పణతో సభ ముగిసెను,

మదనపల్లి శానిటోరియంలోని ఫిసెప్సి లేబొరేటరి ప్రారంభోత్సవము చేసు శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ గారు జరుపుచున్నారు. క్షయవ్యాధి పీడితులు సందర్శించి, తీరిక సమయంలో నూలు వడకవలసిందనియామె సలహాయిచ్చెను. మంత్రిణిగారు లేపు ఉదయం బెంగుళూరునకు బయలుదేరి వెళ్లెదరు.

'భాషారాష్ట్ర' విచారణ సంఘ ప్రశ్నావళి

మద్రాసుప్రభుత్వ వైఖరి

కొందరికి సాక్ష్యం ఇవ్వవలసిందిగా ఉత్తరాలు

చెన్నపట్నం, ఆగస్టు 11: మద్రాసు మంత్రిమండలివారు నిన్న సాయంత్రం సమావేశమై భాషారాష్ట్ర విచారణసంఘ ప్రజాళికి ఏవిధమైన సమాధానము ఇవ్వవలెను అని చర్చించినట్లు తెలియుచున్నది. సరిహద్దులు మున్నగు వివరములలోకి పోరాదనియూ, ప్రధానమాత్రముల వివరించుచూ సమాధానాలు వ్రాయుటకు, అందుకు ఒక మంత్రివర్గ ఉపసంఘమును నియమించరనియు తెలియుచున్నది.

సెప్టెంబరు మొదటివారంలో విచారణ సంఘంవారు వచ్చినప్పుడు కొందరు వ్యక్తులు సాక్ష్యమిచ్చ సిద్ధముగా ఉన్నారేమో ప్రభుత్వమువారు ప్రశ్నించిరి. స్వచ్ఛందంగా సాక్ష్యము ఇవ్వదలచినవారు తెలుపుకొనవలసిందిగానూడా ఒక నిబంధన ఉన్నట్లు తెలియుచున్నది.

సాకేటి గురువులకు హెచ్చరిక

సాకేట్టి గురువులుగారికి హెచ్చరిక ఇచ్చి ఏడాదిలకూ శాసనసభ ఉపసంఘములలో ఉండకుండా చర్య తీసుకొనుటకు, సర్వోదయనిధి వారి 'ఆధ్యర్థిత్వమును బలపరచినవారినుండి పూచీ అడిగి వారిని గూడా హెచ్చరించుటకు కాంగ్రెసు పార్టీ కార్యనిర్వాహకము తీర్మానించినటులు తెలియుచున్నది.

నాడారుగారి ప్రకటన

తి. కాం. సంఘాధ్యక్షులగు శ్రీ కామరాజ నాడారుగారు స్టాన్లీ మెడికలు కాలేజిలో తమిళసంఘమునందు మంగళవారం నాడు సభ్యత్వం ఇచ్చుచు, "ఆంధ్రులకు మద్రాసుపై హక్కులేదని తెలిసినియే మద్రాసు మిమ్మిచ్చినగరంగా మంచాలని కోరుచున్నా"రనిరి.

"భాషారాష్ట్ర విభజన జరుగకతప్పదు అది అత్యంత సులభంగా జరుగును. తమిళులకు వారి ప్రాంతాలేవో వారికి తెలుసు. కొద్ది వర్షాలక్రిందటే తాము చేసిన ప్రాంతాలు తమవని వారు కోరరు. అనేకరకాల హక్కులు అనేకమంది కోరుచున్నందున మద్రాసు నగరం చుట్టు చక్కదేవాలనని అరవలు భయపడుచున్నారు. అట్లైనప్పటికి జరుగదు, భయపడకండి" అని నాడారుగారనిరి.

యస్. యస్. యల్. సి. పరీక్షాపత్రాలు కేసు

హైకోర్టులో 1 వ ముద్దాయికి రెండేండ్ల శిక్ష

చెన్నపట్నం, ఆగస్టు 10: డయసినగ్ ప్రెస్ బైండరు రాజగోపాల్, నెల్లయ్యలు అను నలుగు 1947 సిబ్రవరి, మార్చి, మధ్య కాలములో యస్. యస్. యల్. సి. పరీక్షా పత్రాలు పై ముద్రణాలయము నుండి దొంగలించి జరూరుగా పరచుటలో కుట్ర చేసినరని వారిమీద తేబడిన కేసులో రాజధాని ప్రధాన మేజిస్ట్రేటు వారి దేశము బుజువగుటకు తగిన సాక్ష్యం లేదని ముద్దాయి 1 వ ముద్దాయితో కలిసి కుట్ర చేసినాడనే చార్జి సాక్ష్యంలో బుజువు కాలేదనే హేతువుచే రెండవ ముద్దాకి సంబంధించి నంతవరకు క్రింది కోర్టు తీర్పుతో ఏకీభవించి వానిని వదిలివేసిరి.

1 వ ముద్దాయి మాత్రం పరీక్షాపత్రాలు దొంగలించి అమ్ముకుంటు చేసిన నేరము ఒప్పుకొని నందున అతనికి రెండేండ్ల కఠిన శిక్షను న్యాయమూర్తి విధించెను.

గార్డుపై హత్యకేసు

మలగారు ఎక్స్‌ప్రెస్సులోనుండి రైల్వే పోలీసు కానిస్టేబుల్ తోసివేసి అతన్ని చంపెనని హత్యనేరం మోపబడిన డిక్రూజు అనే గార్డుగారి కేసును 2 వ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కోర్టునుండి ప్రధాన మేజిస్ట్రేటుగారు తన కోర్టుకి మార్చుకొనిరి. హత్యచేసెం చేసినట్లు అను పక్షమని 2 వ మేజిస్ట్రేటు అన్నందున, ముందుగనే అత నొక అభిప్రాయ మేర్పరచుకొన్నందున అతను విచారింపరాదని ప్రాసిక్యూషనువారు ఆక్షేపించిరి.

కడప జిల్లాలో కలరా

కడప, ఆగస్టు 11: ఈ జిల్లాలో కలరా వ్యాపించియున్నది. వ్యాధి ప్రారంభ మైనప్పటినుండి యిప్పటివరకు 197 మందికి కలరా 32 మంది మరణించిరి. అక్కడివారు మొదటివారంలో 58 మందికి కలరా 21 మంది మరణించిరి. ఇప్పటివరకు సుమారు 9047 మందికి ఇనాక్యులేషన్ చేయబడెను. (స్వ. వి.)

అమెరికన్ విమానాలపై సోవియటు విమానవిధ్వంసకఫిరంగి కాల్పులు?

పడమటి బెర్లిన్ ప్రాంతాలపై రష్యన్ విమానాల సంచారం

బెర్లిన్, ఆగస్టు 11: అమెరికన్ ఆక్రమిత బెర్లిన్ నగర ప్రాంతంపై విమానమార్గంలో 8, 10 వేల అడుగుల ఎత్తున విమాన విధ్వంసక శతఘ్నిగుండ్లు ప్రేలెనని, అమెరికన్ వైమానికు డొకడు తెలియజేసెను. బెర్లిన్‌కు సప్లయి చేరవేయుచున్న తన విమానమునకు చేరువలోనే యీ గుండ్లు ప్రేలెనని, అదేప్రాంతములో అనేక సోవియట్ విమానములు, జట్లుజట్లుగా తిరుగుటచూచితినని యీవైమానికుడు చెప్పెను.

ఈ వైమానికుడు చెప్పిన విషయములను అమెరికన్ అధికారులు పరిశీలించుచున్నారు.

సోవియట్ కాదులకు అధికారపూర్వకముగా ఆక్షేపణ తెలుపవలెనాలేదా అనే విషయమై యింకా యే నిర్ణయమునకూ రాలేదు.

పడమటి బెర్లిన్ ప్రాంతములపై 13 రష్యన్‌యాక్ యుద్ధవిమానములు కడచిన రాత్రి సంచరించినందులకు, ప్రస్తుతం బ్రిటిష్ అధికారులు రష్యన్ అధికారులకు ఆక్షేపణ చెప్పవలచుకొనలేదని, యీ రోజు అధికారరీత్యా ప్రకటింపబడెను.

బెర్లిన్‌కు విపరీతంగా సిగరెట్లు దిగుమతి

రష్యా అమెరికాల పోటాపోటీ

బెర్లిన్‌లో ఒకప్పుడు చాలా అరుదుగా ఉండి, డబ్బుగానూడా వినియోగపడిన సిగరెట్లు, రష్యా అమెరికాల పోటాపోటీవల్ల విపరీతముగా చౌక అయినది. సిగరెట్లధర సగానికిసగం తగ్గింపబడింది. పడమటి బెర్లిన్‌లోని జర్మన్లకు తమ తమ సిగరెట్లను అమ్ముకొనుటకు రష్యన్లు అమెరికన్లు విపరీతంగా ప్రయత్నం చేయుచున్నారు. పడమటి డ్యూయిచే మార్కుల నేకరించుటకు, ఆ డబ్బుకు అక్కడ ప్రచారంకోసం వినియోగించుటకు ధర తగ్గించి, పడమటి బెర్లిన్‌కు రష్యనుల సిగరెట్లు అధికంగా ఎగుమతిచేయుట ప్రారంభించగానే, అమెరికన్ తమవద్దనున్న 2 కోట్ల సిగరెట్లతో పడమటి బెర్లిన్ మార్కెట్లను నింపివేసిరి.

పడమటి బెర్లిన్ బ్యాంకుల లో, తూర్పు మార్కు అక్కౌంట్ల నన్నింటిని స్థంభింపచేయవలెనని మిత్రమండలి నేతాధికారులు, బెర్లిన్ పురపాలక ప్రభుత్వానికి ఉత్తర్వు చేసిరి.

మాలటావ్‌తో మిత్రమండలి ప్రతినిధుల సమావేశం

పాశ్చాత్య మిత్రమండలి ప్రతినిధులు, సోవియట్ విదేశమంత్రి మాలటావ్‌ను యీ రాత్రి కటుసుంకరనిరూపిగా తెలియజేస్తారని. సమావేశమునకు లేపు అవకాశ మిస్తించవలసినదిగా మిత్రమండలి ప్రతినిధులు మాలటావ్‌ను అడుగవచ్చునని తెలిసినది.

అమెరికా వైఖరి

జార్జి మార్షల్ ప్రకటన

రష్యాతో తన విభేదములను పరిష్కరించుకొని ఒకంబడిక కుదుర్చుకొనుటకు అమెరికా ప్రయత్నించునునే ఉండును. అయితే యేకోవిధముగా ఒకంబడిక కుదుర్చుకొంటే చాలునని అమెరికా ఉద్దేశ్యం గాదు అని అమెరికన్ విదేశాంగ మంత్రి జార్జిమార్షల్ యీ రోజు అమెరికా వైఖరిని స్పష్టపరచుచూ ప్రకటించెను. బెర్లిన్ ప్రతిష్టంభనపైగాని, మాస్కో సమావేశములపైగాని నిర్దిష్టముగా యేమీ చెప్పుటకు మార్షల్ నిరాకరించెను."

శ్వేతపత్రానికి నిజాం ప్రభుత్వ ప్రత్యుత్తరం

నిజాం విదేశవ్యవహారాల మంత్రి సూచన

హైదరాబాదు, ఆగస్టు 12: హైదరాబాదు సంస్థానం విషయమై భారత ప్రభుత్వం ప్రచురించిన 'శ్వేతపత్రం' పూర్తి పాఠమును పరిశీలించిన పిమ్మట నిజాం ప్రభుత్వం బహుశా ఒక ప్రత్యుత్తరము ప్రకటించ వచ్చునని నిజాం విదేశ వ్యవహారముల మంత్రి నవాబ్ మొయినవాజ్‌జంగ్ అన్నట్లు నిజాం ప్రభుత్వ సమాచార కేంద్రం నిన్న జారీచేసిన ఒక ప్రకటనద్వారా తెలియుచున్నది. భారత ప్రభుత్వ శ్వేతపత్రంలో పొందు అబద్ధాలు అసత్యాలు ఉన్నవని కూడ అయన అనెనని ఆ ప్రకటనలో ఉన్నది.

లండన్‌కు గ్లాడ్‌పాషా ప్రయాణం

అమ్మాన్, ఆగస్టు 11: ట్రాన్స్‌జార్డన్ ఆమీర్ నదుమునకు రాకిన సేనాధిపతి గ్లాడ్‌పాషా, పశ్చిమ బాగ్దాదుమీద లండన్‌కు విమానములో బయలుదేరిన

నీవు
డి-లివర్
కావ
ధ్యను

Healthy Teeth...
and a grand smile

ఆ చిరునవ్వును నిలుపవద్దు. ఉదయము సాయంత్రము 'కైమోసిన్' పుక్కిలించినట్లయితే నోటి దుర్వాసన మటు మాయ మగును. కైమోసిన్ మీ పండ్లను శుభ్రముగా పుంచడమే కాకుండ, అది మీ పండ్లను, దంతవ్యాధి మొదలైన వాటి నుండి కాపాడును. దంతములు, చిగుళ్లలోని ఆసిడిటీమీద గూడ పనిచేయును.

(for Oral) Thymocin Liquid

టి. ఎం. ఠాకూర్ & కంపెనీ,
43, చ్చిపాట్ స్ట్రీట్, బొంబాయి.

NO LICENCE NEEDED

American model REVOLVER

మీ ధన, మాన, ప్రాణములను ఘాతకులు, వన్యమృగాలనుండి కాపాడుకొనుడు.
ఇంటివద్ద, వనభోజనాల్లో, లేదా ప్రయాణాల్లో యీ రివాల్వరు మీ విశ్వసనీయమైన స్నేహితుడుగా మసకరించును, 6 గుండ్ల ఆటోమేటిక్ రివాల్వింగుదిన్కు అమర్చబడిన ఇది మేలిరకపు అమెరికన్ పిస్టలుతో సరిపోగును. 15 పౌన్సులకు పైగా బరువుకలిగి 8 అంగుళ వరకు అగ్ని కణముల విరజిమ్ముతూ భయంకరమైన ప్రేలుడు శబ్దము నిచ్చును. ఇప్పుడే ఒకటికొని ఈ ఆత్మ రక్షణసాధనంలేకుండా వుండకండి.
గుళ్లతో వెం

వెం.	222	333	444
	రు. 6/8	రు. 7/8	రు. 8/8

అదనంగా 4 డజన్లు గుళ్ళు రు. 4/8. పిస్టలు కేసుతో, తోటబెల్లు వెల 1-8 రు. 5/- బ్యూటి కేటింగు అయిల్ పీసా 1 8 రు. 1/-

WILSON TRADING CORPORATION
P. B. 347, CAWNPORE (U.P.)

అజీర్ణమా?
అజీర్ణం తరుచు మలబద్ధం వల్ల కలుగుతుంది.
కార్టర్సు
మాత్రలు సేవించండి
నిశ్చయంగా గుణం కలుగుతుంది...
ఎర్రటి ప్యాకెటిలో దొరుకుతవి.

గనోక్వెలి
ఉన్నిసెగలతు గంటలలోగుణము
ఈశ్వరపార్శ్వి రాజమండ్రి

Edited, Printed & Published by
S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.

రహస్యంగా పాకిస్థాన్‌కు వస్త్రరవాణా

శాసనసభలో డా॥ ముఖర్జీ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 11: భారత శాసన సభలో ఆర్. కే. సిధ్వాగారి ప్రశ్నకు సమాధానంగా పరిశ్రమలశాఖామంత్రి డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీగారు, పశ్చిమ పాకిస్థానుకు రహస్యంగా రవాణా అవుతున్న ఒక లక్ష 87 వేల రూపాయల విలువగల గుడ్డను స్వాధీనపరచుకున్నట్లు తెలియజేశారు. తూర్పు పాకిస్థానుకు రవాణా అవుతున్న గుడ్డను ఎంత పట్టుకొన్నదీ వివరాలు తెలియవన్నారు. ఈ దొంగరవాణాకు ప్రతిక్రియగానే, ప్రయాణీకులు రైళ్లలో తమదగ్గ తీసుకొనివెళ్ళే గుడ్డప్రమాణాన్ని తగ్గించడమైనదనికూడా చెప్పారు.

సంస్థానాధీశ్వరుల మనోవర్తి

పటేల్ సమాధానం

కలపి వేయబడిన సంస్థానాధీశ్వరుల స్వంత ఖర్చులకై యిచ్చు ద్రవ్యమును మార్చ వీలులేదని, సంస్థానములు యూనియనులుగా చేరిన సందర్భములలో ఈ ఖర్చును యూనియన్ ప్రభుత్వము భరింపవలెనని, సంస్థానములు రాష్ట్రములలో లీనమై పోయినయెడల ఈ ఖర్చును రాష్ట్రీయ ప్రభుత్వములు భావింపవలెనని అధినివేశ శాసనసభ మంగళవారం సమావేశంలో శ్రీ సిధ్వాగారి ప్రశ్నకు సమాధాన మొసంగుచు సర్దార్ పటేల్‌గారు చెప్పిరి. సర్దార్ పటేలు ప్రకటనవల్ల గ్వాలియర్ మహారాజుకు అందరికంటె యెక్కువ అనగా 25 లక్షల రూపాయలు లభించుచున్నది. సంస్థానాధీశులకు స్వంత ఖర్చులకై యిచ్చు మొత్తముపై రాబడి పన్ను విధింపదలులేదని సర్దార్ పటేలు చెప్పెను. ఈ ఏర్పాట్ల విషయమై ప్రజల యభిప్రాయము గైకొనబడెనాయని రామ్ నారాయణసింగ్‌గా రడుగగా కనుగొనబడెనని సర్దార్ చెప్పెను.

భారతదేశ జనాభా

ప్రతి సంవత్సరం మరణముకంటె జననముల సగటు హెచ్చుదలను ఆధారంచేసికొన్న యెడల 1947 సం॥ములో భారత యూనియను జనాభా అంచనా 33 కోట్ల 17 లక్షలుగా నుండునని విశ్వనాథదాస్‌గారి ప్రశ్నకు సమాధానముగా సర్దార్ పటేలు చెప్పిరి. 1941 సం॥ జనాభా లెక్కల వల్ల వెల్లడియైన స్త్రీపుంజామాపాను వర్తించిన యెడల (అనగా 935 మంది స్త్రీలకు ఒక వేయిమంది పురుషులు) పురుషులు 17 కోట్ల 14 లక్షలుగాను, స్త్రీలు 16 కోట్ల 3 లక్షలుగాను వుందురని, 1948 సం॥ జనాభా దాదాపు 33 కోట్ల 70 లక్షలుగా నుండునని సర్దార్ పటేలు ప్రకటించెను.

* * *

ఇండియా ప్రభుత్వమువారి వెండి నిల్వలు

శ్రీ విశ్వనాథ్ దాసుగారి ప్రశ్నకు సమాధాన మొసంగుచు ఆర్థికశాఖామంత్రి శ్రీ షణ్ముఖంచెట్టిగారు యిట్లు చెప్పిరి: యుద్ధము ప్రారంభము కానున్న సమయమున ఇండియా ప్రభుత్వమువారి వెండి నిల్వ 18 కోట్ల 50 లక్షల ఔన్సులుగా నుండెను. ఇది కొంత లండనులోను, కొంత భారతదేశములోను ఉండెను. యుద్ధసమయములో లండనుకు చేర్చిన వెండి 6 కోట్ల 30 లక్షల ఔన్సులు ఇట్లు మార్చబడిన వెండిని బ్రిటనులో అమ్మి జాపిరనుట నిజమే. బ్రిటిషు ప్రభుత్వమునకు అమ్మిన మొత్తం వెండి 15 కోట్ల 20 లక్షల ఔ॥ దీనిని అంతర్జాతీయరేట్ల ప్రకారం అనగా ఔన్సుకు 17¾ పెన్నీనుండి 23¼ పెన్నీల మధ్యరేటులో అమ్మిరి. అమ్మకంవల్ల చేకూరిన మొత్తం రూ 21 కోట్ల 40 లక్షల రూపాయిలు. ఇది ఒకకోటి 61 లక్షల పౌనులకు సమము. 1941, ఆర్థిక సంవత్సరములో 3 కోట్ల 48 లక్షల ఔన్సులు, 1942 ఆర్థిక సంవత్సరములో 25 లక్షల ఔన్సులు ఔన్సుకు 22 పెన్నీలనుండి 23¼ పెన్నీలమధ్య రేట్లలో అమ్మిరి. ఈ వెండి అమ్మివేయబడినది. గాని దానిని మరల దేశమునకు తెప్పించు ప్రసక్తియే లేదు. ఈ వ్యవహారము లన్నిటిలోను భారతప్రభుత్వమువారికి 5¼ కోట్లరూపాయలు పైగా నష్టము కలిగెను.

వ్యయకర్తన సంఘ నివేదికలు

సంస్థానశాఖ, న్యాయశాఖ, మంత్రిత్వర్గ కార్యాలయములనుగూర్చి వ్యయకర్తన సంఘ నివేదికలు అందినవని, ఇతరశాఖలకు సంబంధించిన నివేదికలు ఈ మాసాంతములోపుగా అందునని శివరావుగారి ప్రశ్నకు సమాధానంగా ఆర్థికసభ్యుడు చెప్పెను.

కమిటీ సరిగా పనిచేయక పోవుటవల్ల ఒక సభ్యుడు రాజీనామా నిచ్చెనాయని యడుగగా, ఒక సభ్యుడు రాజీనామా నిచ్చినమాట వాస్తవమేనని, అతని స్థానమును మరియొక శాసనసభ్యుడు ఆక్రమించెనని చెట్టిగారనిరి.

ఇండియానుండి ముస్లిముల రాక

మహాత్ముని నిరశన ప్రతానంతరము దాదాపు 30 వేలమంది ముస్లిములు ఢిల్లీకి తిరిగివచ్చిరని లారీగారికి వ్రాతపూర్వకమైన సమాధాన మిచ్చుచు సర్దార్ పటేల్‌గారు చెప్పిరి. ఇండియానుండి యెవ్వరూ వెళ్ళకుండా ఒక్క పాకిస్థానునుండి మాత్రమే ప్రజలు వచ్చుటను అరికట్టుటకై అనుమతి పత్రము లిచ్చుపద్ధతి యేర్పరుపబడెననిరి. చాలా చెలలనుండి ఢిల్లీలో పరిస్థితులు శాంతముగా నుండుటచేత గత సంవత్సరము భద్రతలేకపోవుటవల్ల ఢిల్లీ వదలివెళ్లినవారందరు ఢిల్లీ తిరిగివచ్చి యుండురని ప్రభుత్వ మూహించుచుండెనని, తక్కినవారు పాకిస్థానులో నిరపదురురని తలపవలెనని సర్దార్ పటేలుగారు చెప్పిరి.

అలహాబాదు న్యాయమూర్తికి పనిలేకుండా జీతము

గత జనవరినుండి ఒక అలహాబాదు హైకోర్టు జడ్జికి ప్రధాన న్యాయమూర్తి పని చూపుటలేదని ఆ న్యాయమూర్తి ప్రవర్తన పరిగాలేదని అరోపణలు గావింపబడెనని ఒక ప్రశ్నకు సమాధానంగా సర్దార్ పటేలుగారు చెప్పిరి. ఆ న్యాయమూర్తిపై గావింపబడిన అరోపణలను ప్రధాన న్యాయమూర్తి విచారించి, అతని తొలగించుటకు శాసనపూర్వకమగు చర్య గైకొనవలెనని, అంతవరకు అతనిని పనిచేయనివ్వగూడదని నిర్ణయించెను. అప్పటినుండి జడ్జికి జీతము ముట్టుచు సేయున్నది. ఈవిషయము యిటీవల ఫెడరల్ కోర్టుకు నివేదింపబడినది" అని సర్దార్ పటేలుగారు చెప్పిరి.

పండ్లను పండించు విధానము

స్కూలు పిల్లలకు నేర్పుటకు కొత్త స్కీము

పండ్లను కూరకాయలను పండించు విధానములోను తేనీటిగలను పెంచుటలోను మిడిల్ స్కూలు పిల్లలకు తర్ఫీదు నొసగుటకు ఒక స్కీము ప్రభుత్వంవారి ఆలోచనలో నున్నదని వ్యవసాయ డైరెక్టరు శ్రీ యం. యస్. శివరాఘవన్‌గారు పత్రికా ప్రతినిధులతో చెప్పిరి. ప్రతితాలూకాలోను రెండు మిడిల్ స్కూళ్లలో 1 నుండి మూడు వఫారం. పిల్లలకు పండ్లు, కూరకాయలు పండించే పద్ధతుల తర్ఫీదు నొసగుటకు ఏర్పాటు జరుగుననియు యీ స్కీమునకు రూ. 88850 ఖర్చు కావచ్చుననియు దానివల్ల రూ 78000 ఆదాయం చేకూరవచ్చుననియు వారు తెలిపిరి. ఒక ప్రత్యేక వ్యవసాయ డిమాన్‌స్ట్రేటరు అట్టి స్కూళ్లకు వెళ్లి సలహా లివ్వగలడు.

ముస్లిమలీగువారు కూడ ఆగస్టు 15 తేదీన స్వాతంత్ర్య దినోత్సవమునందుపాల్గొనవలెనని లీగు నాయకులు మహమ్మదు ఇస్మేలు ఎం. ఎల్. ఎ. గారు ప్రకటించిరి.

రామపాదసాగరప్రాజక్టు సభ

28 తేదీ జరుగును

రామపాదసాగరు ప్రాజక్టు సభ రాజమండ్రిలో 21 తేదీనకాక, 28, 29 తేదీలందు జరుగునని, సమావేశకర్త శ్రీ వెన్నేటి సత్యనారాయణగారు, ప్రకటించుచున్నారు. ఈ సభకు రాజకీయములతో ఎటువంటి సంబంధంలేదనియు, ప్రజల ఆర్థికాభివృద్ధికొరకు, ఆహార వుత్పత్తి యెక్కువచేసి చవుకగ విద్యుచ్ఛక్తి సరఫరా చేయు యత్నాన్ని ప్రోత్సహించుటకే ఉద్దేశింపబడినదని యు వీరు తెల్పుచున్నారు.

చన్నరాష్ట్రంలో ఉక్కు పరిశ్రమ

సాంబూరు సంస్థానం యిపుడు చన్నరాష్ట్ర పరిపాలన క్రిందకు వచ్చినది. అందులో ఇనుము గనులు చాలా వున్నవని, వాటినిగూర్చి పరిశోధన చేయ అమెరికను నిపుణులతో మదరాసు పరిశ్రమలశాఖ మంత్రిగారు చర్చింపనున్నారు. సదరు ఇంజనీరులు ముగ్గురు మదరాసు వచ్చియున్నారు. ఇండియా ప్రభుత్వంవారు వారిని పిలిపించిరి. సాంబూరునందున్న ముడియనములో నూటికి 68 వంతు లోహం గలదనియు, లీహారులో 60-45 మాత్రమే గలదనియు తెలియుచున్నది.

మెడికలు కాలేజి ప్రిన్సిపాలు

డా॥ జె. ఎస్. నారాయణగారు, మదరాసు మెడికలు కాలేజి వైసు ప్రిన్సిపాలు అక్టింగు ప్రిన్సిపాలుగా చెరియనుగారి స్థానే 8 వ తేదీ నుండి పనిచేయుచున్నారు. స్థిరంగా వేరొకరిని నియమించుటగూర్చి ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారని తెలియుచున్నది.

రాజాజీకి డాక్టరు బిరుదు

మదరాసు విశ్వవిద్యాలయం సిండికేటు వారు గవర్నరుజనరలు రాజగోపాలాచారిగారికి డాక్టరు ఆఫ్‌లాసు డిగ్రీ యిచ్చుటకు నిశ్చయించిరి. ఈ నెల 24 వ తేదీ సాయంకాలం సెనేటుసభ ప్రత్యేకంగా జరిపి బిరు దొసంగెదరు.

పాకిస్థాన్ వైఖరివల్ల పఠాన్‌జాతికి ప్రమాదం

పటాన్ ప్రముఖుల హెచ్చరిక

పూనా, ఆగస్టు 11: సరిహద్దు రాష్ట్రంలోనూ, కొండజాతి ప్రాంతాలలోనూ వున్న పఠానులు పాకిస్థాన్ వైఖరివల్ల పఠాన్‌జాతికి ఏర్పడిన ప్రమాదాన్ని గమనించి జాగరూకత వహించడం అవసరమని ముగ్గురు ఆఫ్ఘన్ పఠానులు ప్రాంతీ జిల్లాఖాన్, ఖానాయ తుల్లాఖాన్, హాబిబుల్లాఖాన్‌లు ఈ రోజు హెచ్చరిక చేస్తున్నారు. పఠాన్‌జాతికి చెందిన ప్రముఖ నాయకు లందరినీ గఫార్ ఖాన్, ఖాన్ సాహేబు సోదరులను సైతం పాకిస్థాన్ కారాగార బద్ధులను చేయడం అమితలజ్జాకరమైన విషయమని వీరు ఉద్ఘాటించుచున్నారు. (ఆ. ప్రె.)

మదరాసు ఆంధ్ర కాంగ్రెసు సంఘం

నూలు వడకు పోటీ

మదరాసు ఆంధ్రజిల్లాకాంగ్రెసు సంఘం (750 తిరువళిక్కేణి హైరోడు) కార్యదర్శి యిట్లు వ్రాస్తున్నారు:—14వ తేదీ శనివారం 4గ. నూలువడకు పోటీలు స్త్రీలు పురుషులు, బాలబాలికలందరికి జరుపబడును. దరఖాస్తులు 13వ తేదీలోపల కార్యదర్శికి పంపవలెను. ఎవరి రాట్నాలువారు తెచ్చుకోవలెను. గెలిచిన వారికి బహుమతు లొసంగ బడును.

మోటారు ట్రాన్సుపోర్టు కొత్త సలహా సంఘం

చెన్నపట్నం, ఆగస్టు 10: ప్రస్తుతం చెన్నపట్నంలో యుండే మోటారు ట్రాన్సుపోర్టు సలహా సంఘమునకు బదులు కొత్త సలహా సంఘమును ప్రభుత్వం నియమింప దలచియున్నట్లు తెలుస్తున్నది. ఇందులో ప్రయాణికులను సభ్యులే ఎక్కువమంది యుండెదరు.

చేనేత వస్త్రాలు

చేనేత వస్త్రాలు చెన్నరాష్ట్రంనుండి యితర రాష్ట్రాలకు (ఇండియాలో మాత్రం,) ఎగుమతి స్వేచ్ఛగ చేయవచ్చునని కంట్రోలరు ప్రకటించిరి.

తూ. గోదావరిఏజన్సీ

తూ. గో. ఏజన్సీ జిల్లాబోర్డు అధ్యక్షులుగ కైపులు అసిస్టెంటు ఏజెంటు పి. బి. బాపిరాజుగారిని ప్రభుత్వంవారు నియమించిరి.

మదరాసులో యూరోపియనులు చాలమంది ఖాళీపోయినాక, వారి కొరకై యున్న హోటల్సులో పెక్కుమంది దేశీయులుకూడ భుజించుచున్నందున అట్టి హోటల్సుకి కోరినచో రేషనులో సగం భాగం బియ్యం యిచ్చుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరని సిటీరేషనింగు ఆఫీసరు తెలిపిరి.

హిందీ ప్రతికూలత

హిందీ ప్రతికూలవాదులు రెండవ నాడుకూడ తొండమండలం స్కూలువద్ద శాంతంగ పికెటింగు చేసిరి.

స్వాతంత్ర్య వార్షికదినమునాడు పికెటింగు జరుగదనియు, ద్రవిడస్థాను వాలంటీరులు ఆ నాడు ఉత్సవములందు పాల్గొనరు కాని, ప్రతికూలత యేమి చూపరని, వారి నాయకుడు ఇ. వి. రామస్వామి నాయకరు ప్రకటించిరి.

ఉద్యోగుల మార్పులు

విద్యాప్రజారోగ్యశాఖలో సూపరింటెండెంటుగాఉన్న కె. సోమసుందర చెట్టియార్‌ను ఆ శాఖలోనే అసిస్టెంటు సెక్రటరీగా నియమించిరి.

కో ఆపరేటివ్ శాఖలో సబ్ రిజిస్ట్రార్లుగాఉన్న యం. వీరరాఘవ అయ్యంగార్, టి. యస్. విజయేంద్రరావుగార్లను కో ఆపరేటివ్ సొసైటీల శాఖలో డిప్యూటీ రిజిస్ట్రార్లుగా నియమించిరి.

సి. వి. కొండారెడ్డి, కె. కరుణాకరన్ నాయర్‌గార్లను అడవుల శాఖలో అసిస్టెంటు కన్సర్వేటర్లుగా నియమించిరి.

హోంగార్డ్స్ కమాండంట్లుగా ఉన్న డి. కృష్ణన్, న్యూటన్ దేవసహాయం, రత్నాకరరాయ్, పి. వి. జయన్ అను వారిని స్పెషల్ ఆర్మ్డ్ పోలీసు కమాండంట్లుగా నియమించినందువల్లనూ, శ్రీ ధర్మారావుగారు పదవిని నిరాకరించుటచేతనూ హోంగార్డ్స్ కమాండంటు పదవులు అయిదింటికీ ఏర్పడిన ఖాళీలలో ఈ క్రందివారిని నియమించిరి; ఆర్. అలగప్పన్, ఏ. కె. కుమారస్వామిగౌండర్, యం. వెంకట్రమణరెడ్డి, కె. శ్రీకుమార మీనన్, యస్. దయాశంకర్.

నడిగడ్డగ్రామం ఎఱుకలసంఘం

వినుకొండ, ఆగస్టు 7: ఈ తాలూకా నడిగడ్డగ్రామ ఎరుకల సంఘమునకు బోగిరి వెంకటయ్య అధ్యక్షుడుగా అంగడి యోపేపు కార్యదర్శిగాను దేవరయాకబ్ సహాయకార్యదర్శిగ ఎన్నిక అయిరి.

బొంబాయిలో మా ఫ్యాక్టరీనుండి గత 20 సంవత్సరములనుండి GM INDIA చేరవలసిన అక్కరలను తీర్చుచున్నాము.

ఒక్కసారి మీరు క్రొత్త పోంటియాక్సులో ఒక దానిని డ్రైవు చేసి స్వంతపరచుకొన్న అనుభవం పొందినపిదప, ఇక యే యితర కారు తోను మీరు తృప్తిపడరు. 1948 పోంటియాక్ ఇదివరకు కంటె ఎక్కువ



సాగసైనకారు ఇంకను సాగసుగా చేయబడినది

అందమైనది. దానిలో పేరొందిన పోంటియాక్ లక్షణములన్నియు కలవు. అంతేకాకుండ అనేక సరిక్రొత్త డిజైన్ రిఫైన్‌మెంట్లు కలవు. ఇదివరకే మంచి ప్రశస్తమైన యీ కారులో యిదివరకెన్నడు యింతటి ఉత్తమమైన డిజైనింగు, సొగసైన పనితనము ప్రవేశపెట్టబడియుండలేదు. — ఈ పోంటియాక్ ఇంకను అందముగా తయారుచేయబడినది. ఒకసారిదానివంక చూచి, దానిలో ప్రయాణం చేసినయెడల-1948 సం॥ నకు మీరు కావలసినది పోంటియాక్ అని మీరు అంగీకరించెదరు. **1948 PONTIAC**

బొంబాయిలో స్టాండుపడ్డ (సేల్సుటాక్సు, ఇతర టాక్సులు మినహా) విల్లరధర పోంటియాక్ రు. 11,920/-.

GENERAL MOTORS INDIA LIMITED
జనరల్ మోటార్సు ఇండియా లిమిటెడ్

మీ ఆరోగ్యము కొరకు

పాసింగ్ షో

సిగరెట్లు వాడండి

PASSING SHOW

నిజముగా అభిమాన పాత్రమైనవి

4 అణాలకు 10

ఆ ములులో వున్నచోట, లోకల్ టాక్సు అదనము.

PASSING SHOW 5 CIGARETTES
CORK TIPPED VIRGINIA